వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంపుటి : 2 సంచిక : 248 బుధవారం 20 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ
8099779988
ఆంధ్రప్రదేశ్
9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

టికెట్ టెన్షన్

- కాంగ్రెస్ టిక్కెట్ల కోసం ఆశావహులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుచుకోవాలన్న లక్ష్యంతో బలమైన అభ్యర్థుల్ని రంగంలోకి దించేందుకు ప్రయత్నం
- పార్టీలో బలమైన నేతలు లేకపోవడంతో.. ఫిరాయింపు నేతలను రంగంలో దింపేందుకు సమాచలోనలు
- సామాజిక సమీక రణాలు, అంగ, అర్థబలం ఆధారంగా బలమైన నాయకులను బరిలో దించేందుకు కసరత్తు

హైదరాబాద్

మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులకు టికెట్ టెన్షన్ పట్టుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సిట్టింగ్ స్థానం కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుచుకోవాలన్న లక్ష్యంతో బలమైన అభ్యర్థుల్ని రంగంలోకి దించేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీలో బలమైన నేతలు లేకపోవడంతో.. ఫిరాయింపు నేతలతోనే ప్రయత్నించనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీ తమ అభ్యర్థులుగా రాగిడి లక్ష్మారెడ్డి, ఈటల రాజేందర్‌ను ప్రకటించా యి. బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు కాంగ్రెస్ చేస్తున్న కసరత్తులో రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తోంది.మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే మల్కాజిగిరి పార్ల మెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో అంతా టెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రత్యర్థులకు దీటైన అభ్యర్థిని రంగంలోకి దించాలని పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఆలోచిస్తోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో అన్ని అంశాలనూ పరిగణలోకి

-మిగతా3లో

2026 నాటికి భారత్‌లో బుల్లెట్ రైలు పరుగులు

- భారత్‌లో 508.17 కి.మీ మేర బుల్లెట్ రైలు కారిడార్
- 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబయికి!
- తొలుత సూరత్ నుంచి బిలిమోరా వరకు బుల్లెట్ రైలు

లోక్ సభ ముంగిట 'కారు' బేజారు

- కేసీఆర్ మౌనం వెనుక అసలు మర్మమిదే!
- రాజకీయ చతురతతో కేసీఆర్‌ను మించినవారు ఎవరు ఉండరేమో..
- కీలక నేతలు పార్టీ వీడుతున్నా.. లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అయినా బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అదరలేదు. బెదరలేదు
- తన రాజకీయ చాతుర్యంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటివారిని బీఆర్ఎస్ లో చేరేలా ప్రేరేపించారు
- ఆయనతో పాటు బహుజన నేతలను పార్టీలో చేర్చుకోవడం లో సఫలమయ్యారు.
- ఇక మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరుతారనే వార్తలు

హైదరాబాద్

రాజకీయ చతురతతో కేసీఆర్ ను మించినవారు ఎవరు ఉండరేమో.. పార్లమెంట్ ఎన్నికల ముందు కీలక నేతలు పార్టీ వీడుతున్నా.. లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అయినా బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అదరలేదు. బెదరలేదు. తన రాజకీయ చాతుర్యంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటివారిని బీఆర్ఎస్ లో చేరేలా ప్రేరేపించారు. ఆయనతో పాటు బహుజన నేతలను పార్టీలో చేర్చుకోవడం లో సఫలమయ్యారు. అయితే కష్టకాలంలో ఇలాంటివారే తనకు కావాలని నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో కేసీఆర్ చెప్పకనే చెప్పారు. నేతలు పోయినా క్యాడర్ ఉండేలా జాగ్రత్తలు పడుతున్నారు.

-మిగతా3లో

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్

- ప్రస్తుతం జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్..
- తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు
- రాధాకృష్ణన్‌తో ప్రమాణ స్వీకారం చేయించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియామకమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జార?ండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రికి రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. తెలంగాణ గవర్నర్‌గా

-మిగతా3లో

రూట్ మ్యాప్ సిద్ధం

- గెలుపే లక్ష్యంగా తెలంగాణ బీజేపీ భారీ స్కెచ్
- ప్రచార పర్వాన్ని రెట్టింపు ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్తోన్న భారతీయ జనతా పార్టీ
- ఎన్నికల కోడ్ రావడంతో పక్కా ప్రణాళికతో ప్రచార అస్త్రాలకు సానపెడుతోంది రాష్ట్ర కమలదండు.
- గడప గడపకు మోదీ పదేళ్ల సంక్షేమ పాలన తీసుకెళ్లడమే లక్ష్యంగా క్యాంపెయిన్
- రాష్ట్రంలో 32 వేల బూత్ కమిటీలను ఏర్పాటు



హైదరాబాద్

స్కెచ్ వేస్తే పక్కాగా ఉండాలి.. ప్రణాళిక రచిస్తే సక్సెస్ దరి చేరాలి. రాజకీయాలకు ఇదేం అతీతం కాదు. పార్టీల పక్కా వ్యూహాలు ఇలానే ఉంటాయి. ప్రచారం మొదలెడితే కేడర్‌లో జోష్ ఉండాలి. పంచ్‌లు, ప్రాసల ఉపన్యాసాలు ఇస్తే జనాలతో ఓట్లు వేయించాలి. ఓవరాల్‌గా విజయతీరాలు చేరాలి. సార్వత్రిక ఎన్నికలకు పార్టీలు ఇంతలా ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మరి తెలంగాణలో భారీ టార్గెట్ పెట్టుకున్న బీజేపీ ఎలా ముందుకెళ్తుందో.? తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటించిన ఊపులోనే.. ప్రచార పర్వాన్ని

-మిగతా3లో



బీజేపీ విస్తరణకు ఆయన ఎంతో కృషి చేసారు

- ప్రధాని మోదీ భావోద్వేగం
- బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమికి తమిళనాడు తన మద్దతును గట్టిగా ప్రకటించింది
- ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బీజేపీ-ఎన్‌డీఏకు వేయాలని తమిళనాడు నిర్ణయం
- తమిళనాడులో బీజేపీకి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాలతో పాటు పలు జిల్లాల్లో నేడు వర్షాలు కురిసే అవకాశం

గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడి

రేపు కూడా తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు

ఎన్డీయే కూటమిలోకి శిరోమణి అకాలీదళ్!

చండీగఢ్: సార్వత్రిక ఎన్నికలు బీజేపీ 400 సీట్లలో గెలిచి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని దూసుకుపోతోంది. ఇప్పటికే రెండు జాబితాల్లో 267 మంది అభ్యర్థులను లోక్‌సభ ఎన్నికలకు ప్రకటించి.. ప్రచారంలో సైతం స్పీడ్ పెంచింది. మరోవైపు బీజేపీ.. ఎన్డీయే కూటమి విస్తరణపై కూడా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లోని శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడీ) బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరడానికి చర్చలు జరగుతున్నాయని బీజేపీ పార్టీ సీనియర్ నేత ఎస్ఎస్ చన్నీ తెలిపారు.

'ఇరుపార్టీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. మరికొంత సమయం పడుతుంది. శిరోమణి అకాలీదళ్ మార్చి 22న కోర్ కమిటీ సమావేశం నిర్వహించనుంది. అనంతరం వాళ్లు నిర్ణయం తీసుకోనున్నారు. ఇరు పార్టీల మర్యాదపూర్వక సమావేశం జరగనుంది. ఇరుపార్టీల పొత్తుకు సంబంధించి బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది' అని ఎస్ఎస్ చన్నీ వెల్లడించారు. శిరోమణి అకాలీదళ్ కోర్ కమిటీ సమావేశం ఛండీగఢ్‌లో జరుగనుంది. ఎస్ఏడీ పార్టీ జనరల్ సెక్రటరీ

దల్జీత్ సింగ్ చీమా తమ కోర్ కమిటీ సమావేశంలో ఎన్నికల వ్యహరించాల్సిన వ్యూహాలు, పొత్తులపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కోర్ కమిటీలో మీటింగ్ దేశం, రాష్ట్రంలోని అన్ని విషయాలపై చర్చిస్తామని తెలిపారు. అదేవిధంగా తమతో భావ సారూప్యత ఉన్న పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశం ఉన్నట్లు చెప్పకనే చెప్పారు. అయితే బీజేపీ మళ్లీ పొత్తు విషయంలో శిరోమణి అకాలీదళ్ ముందు నుంచి వెనకడుగు వేస్తోంది. అయితే రైతుల పంటలకు మద్దతు ధర, సిక్కు ఖైదీల విడుదల విషయంలో ఎస్ఏడీ బీజేపీని వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. పొత్తు వ్యవహారంపై పంజాబ్ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా స్పందిస్తూ.. శిరోమణి అకాలీదళ్ ఆసక్తికే వదిలేస్తున్నామని తెలిపారు. ఎందుకంటే వారిది రైతు సమస్యలపై పోరాడే, మత సిద్ధాంతాలతో కూడుకున్న పార్టీ అని అన్నారు. ఇక.. ఎస్ఏడీ బీజేపీతో పొత్తుపెట్టుకుంటే బీజేపీ బలపడుతుంది. కానీ.. రైతుల సమస్యలపై పోరాటం చేసే ఎస్ఏడీకి ఈ పొత్తు నష్టం కలిగిస్తుందన్నారు. ఇక.. 2020లో కేంద్ర తీసుకువచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ.. శిరోమణి అకాలీదళ్ ఎన్డీయే కూటమి నుంచి వైదొలగింది. అయినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చే పలు చట్టాలకు ఎస్ఏడీ మద్దతు ఇస్తూ వస్తోంది. మరోవైపు బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక', పౌరసత్వ సవరణ చట్టాన్ని మాత్రం ఎస్ఏడీ బహిరంగానే వ్యతిరేకించింది.

25 గ్యారంటీల మేనిఫెస్టోకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం

న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మూడున్నర గంటలకుపైగా ఈ సమావేశంలో మేనిఫెస్టోపై చర్చించారు. మొత్తం 25 గ్యారంటీల అమలుకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపింది. 'పాంచ్ న్యాయ్' పేరుతో అయిదు అంశాలతో మొత్తం 25 గ్యారంటీల మేనిఫెస్టోను ఖరారు చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు కీలక నేతలు హాజరయ్యారు. తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు సైతం సాయంత్రం పాల్గొన్నారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాలే లక్ష్యంగా 'హిస్సేదారి న్యాయ్', 'కిసాన్ న్యాయ్', 'నారీ న్యాయ్', 'శ్రామిక్ న్యాయ్','యువ న్యాయ్' పేరిట హామీలను ప్రకటించిన విషయం తెలిసిందే.

పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, రైతులకు వడ్డీలేని రుణాలు, ప్రస్తుతం కేంద్రం అందిస్తున్న సాయం పెంపు, యువత కోసం 30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ లేక ప్రైవేట్ రంగంలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి డిప్లొమా లేక డిగ్రీ హోల్డర్‌కు అప్రెంటిస్ షిప్ శిక్షణకు రూ.లక్ష సాయం, 30 ఏళ్లలోపు యువత స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడానికి రూ.5,000 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు, పేపర్ లీకేజీల నివారణకు ప్రత్యేక చట్టం, మహిళల కోసం నిరుపేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష సాయం వంటి 25 హామీలపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు.

మేనిఫెస్టోలోని 25 గ్యారంటీలు

హిస్సేదారి న్యాయ్:

1. సామాజిక, ఆర్థిక అంశాలతోపాటు కులాల ఆధారంగా జన గణన.
2. రాజ్యాంగ సవరణ ఆధారంగా ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు ప్రస్తుతమున్న 50 శాతం గరిష్ట పరిమితి తొలగింపు.
3. జనాభాకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కోసం స్పెషల్ బడ్జెట్.

4 అటవీ హక్కుల వివాదాలకు ఏడాదిలోపు పరిష్కారం.

5. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ఏరియాగా గుర్తింపు.

కిసాన్ న్యాయ్ : .

1. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత.
2. రుణమాఫీ కమిషన్ ఏర్పాటు.
3. పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు.
4. రైతులు లబ్ధి పొందేలా సుస్థిర ఎగుమతి దిగుమతి విధానం
5. వ్యవసాయ ఇన్‌పుట్స్‌పై జీఎస్టీ మాఫీ.

శ్రామిక్ న్యాయ్ :

1. రైట్ టు హెల్త్ చట్టం
2. రోజుకు 400 రూపాయల కనీస వేతనం- ఉపాధి హామీ పథకంలో సైతం
3. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు
4. అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా యాక్సిడెంట్ భీమ
5. ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలు నిలుపుదల

యువ న్యాయ్:

1. 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
2. యువతకు ఏడాది అప్రెంటిస్ట్ షిప్ - ఏడాదికి లక్ష రూపాయలు,(నెలకు 8,500 చెల్లింపు)
3. పేపర్ లీక్ అరికట్టేందుకు కఠినమైన చట్టం
4. గిగ్ వర్కర్ల సామాజిక భద్రతకు చర్యలు
5. యువత స్టార్టప్ కోసం ఐదు వేల కోట్లు కేటాయింపు

నారీ న్యాయ

1. ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సాయం.
2. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు.
3. ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్ వర్కర్లకు ఇచ్చే జీతంలో కేంద్రం వాటా రెట్టింపు.
4. మహిళల హక్కుల రక్షణ కోసం ప్రతి గ్రామంలో అధికారి మైత్రి ఏర్పాటు
5. వర్కింగ్ విమెన్ కోసం సావిత్రిబాయి పూలే పేరుతో హాస్టళ్ల పెంపు

బీజేపీతో కటీఫ్.. కేంద్ర మంత్రి పదవికి పరాస్ రాజీనామా

పాట్నా : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీహార్ రాష్ట్ర రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఎన్డీఏ కూటమి నుంచి తప్పుకుంటున్నట్లు రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ చీఫ్ పశుపతి కుమార్ పరాస్ ప్రకటించారు. ఇదే సమయంలో కేంద్రమంత్రి పదవికి కూడా తాను రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా పరాస్ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర కేబినెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి పదవి ఇచ్చినందుకు ప్రధాని మోదీకి ధన్యావాదాలు. ఆయనకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. కానీ, బీహార్‌లో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో మాకు అన్యాయం జరిగింది. మా పార్టీకి ఐదుగురు ఎంపీలున్నారు. అయినా పొత్తులో మాకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. అందుకే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నాను' అని చెప్పుకొచ్చారు. ఎన్డీయే మిత్రపక్షమైన లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపకుడు, దళిత నేతగా పేరొందిన రాం విలాస్ పాశ్వాన్ మరణం తర్వాత ఆయన కుమారుడు చిరాగ్, సోదరుడు పరాస్ మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 2021లో పార్టీ రెండు ముక్కలుగా చీలిపోయింది. చిరాగ్ ఎన్డీయే నుంచి బయటకు రాగా.. కూటమిలో ఉన్న పశుపతి పరాస్‌కు కేంద్రమంత్రి పదవి దక్కింది. అయితే, ఇటీవల ఎన్డీయే విస్తరణలో భాగంగా చిరాగ్ మళ్లీ కూటమిలో చేరగా.. తాజా సర్దుబాటులో వారికి సీట్లు కేటాయించారు. అయితే, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో హాజీపూర్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్న పరాస్‌కు ఇప్పుడు కూటమిలో సీట్లు దక్కలేదు.

కోర్టు ధిక్కారం.. బాబా రాందేవ్‌కు

సుప్రీంకోర్టు నోటీసులు..

న్యూఢిల్లీ: ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు తమ ఎదుట స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది. ఇందుకు రెండు వారాల గడువు విధించింది. పతంజలి ఆయుర్వేదం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు(యాడ్స్)జారీ చేసిన క్రమంలో కోర్టు ధిక్కార నోటీసుపై స్పందించడంలో విఫలమైనట్లు కోర్టు తెలిపింది. పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రసారం చేస్తుందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్‌లు హిమా

కోహ్లీ, అమానుల్లాతో కూడిన ద్విసభ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు రామ్‌దేవ్‌పై సుప్రీం తీవ్ర స్థాయిలో మండిపడింది. గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈ కేసులో స్పందన రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్‌కు కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేయడమే కాకుండా.. కోర్టు ధిక్కారానికి సంబంధించి ఆయనపై ఎందుకు చర్యలు చేపట్టకూడదో వివరించాలని కోరింది. విచారణ సందర్భంగా బాబా రామ్‌దేవ్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని కోర్టు ధిక్కార నోటీసుపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించింది. తమ క్లయింట్ అయిన రామ్‌దేవ్ బాబాను కోర్టుకు హాజరు కావాలని కోరింది. రామ్‌దేవ్‌తోపాటు పతాంజలి ఆయుర్వేదిక్ ఎండీ ఆచార్య బాలకృష్ణను కూడా కోర్టుకు హాజరు కావాలని తెలిపింది. ఈ కేసులో బాబా రామ్‌దేవ్‌ను పార్టీగా చేర్చవద్దని రోహత్గీ చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఇద్దరినీ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కేసు విచారణను వాయిదా వేయబోమని కూడా తెలిపింది. కాగా ఫిబ్రవరి 27న రక్తపోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, ఉబ్బసం, ఊబకాయం వంటి ఇతర వ్యాధులకు సంబంధించి పతంజలి ఆయుర్వేదం అందించే మందులపై ప్రకటనలను ప్రచురించకుండా సుప్రీంకోర్టు నిషేధించింది. ఈ మేరకు పతంజలి ఆయుర్వేద్ ఎంపీ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణకు ధిక్కార నోటీసు జారీ చేసింది. అయినా పతంజలి కౌంటర్ దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలోనే సుప్రీం సీరియస్‌గా వ్యవహరించింది.

2026 నాటికి భారత్ లో బుల్లెట్ రైలు పరుగులు

జపాన్, చైనా, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ప్రజా రవాణా కోసం బుల్లెట్ రైళ్ల వంటి అత్యాధునిక రైళ్లను ఉపయోగిస్తుంటారు. గత కొన్ని దశాబ్దాలుగా బుల్లెట్ రైళ్లు వేగానికి పర్యాయపదంగా నిలుస్తున్నాయి. భారత్ లోనూ బుల్లెట్ రైళ్లను ప్రవేశపెట్టాలన్నది ఏళ్ల తరబడి వినిపిస్తున్న ప్రతిపాదన. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్పందించారు. 2026 నాటికి భారత్ లో తొలి బుల్లెట్ రైలు పరుగులు తీయనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల్లో బుల్లెట్ రైలు కోసం 500 కిలోమీటర్ల మేర ప్రత్యేక ట్రాక్ ను నిర్మించడానికి 20 ఏళ్లు పట్టిందని, భారత్ ఈ ట్రాక్ ను 8 నుంచి 10 ఏళ్లలోనే పూర్తి చేయనుందని తెలిపారు. మొదటి బుల్లెట్ రైలు సూరత్ నుంచి బిలిమోరా మధ్య నడుస్తుందని వివరించారు. భారత్ లో మొదటి బుల్లెట్ రైలు కారిడార్ ను 508.17 కి.మీ మేర నిర్మిస్తున్నామని, దీని ద్వారా అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం 2 గంటల 58 నిమిషాల్లో చేరుకోవచ్చని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. బుల్లెట్ రైళ్లు గరిష్ఠంగా గంటకు 320 కి.మీ వేగంతో దూసుకెళతాయి. ప్రస్తుతం భారత్ లో వేగవంతమైన రైలు వందేభారత్. ఇది గరిష్ఠంగా గంటకు 180 కి.మీ వేగంతో పయనిస్తుంది.

శరద్ పవార్ పార్టీ గుర్తుగా 'మ్యాన్ బ్లోయింగ్ తుర్హా' ఫిక్స్



'నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ-శరద్చంద్ర పవార్' లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ చిహ్నంగా 'మ్యాన్ బ్లోయింగ్ తుర్హా'ను ఉపయోగించడానికి సుప్రీంకోర్టు మార్చి 19న అనుమతించింది. ఈ గుర్తును శరద్ పవార్ వర్గానికి రిజర్వ్ చేయాలని భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ)ని ఆదేశించిన సుప్రీంకోర్టు, అది ఏ ఇతర పార్టీ లేదా అభ్యర్థికి గుర్తును కేటాయించకూడదని పేర్కొంది. శరద్ పవార్ స్థాపించిన %చీజూ% గత ఏడాది జూలైలో అజిత్ పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఏకనాథ్ షిండే ప్రభుత్వంలో చేరిన తర్వాత చీలిపోయింది. పార్టీ విడిపోయిన తరువాత కూడా లోగో, పేర్లను వాడుతున్నారని శరద్ పవార్ వర్గం పిటిషన్ వేసింది. అయితే ఇప్పుడు వారికి కొత్త గుర్తును కేటాయించడం వల్ల.. అజిత్ పవార్ గ్రూపును నిజమైన %చీజూ%గా ఎలక్షన్ కమీషన్ పేర్కొంది. కాబట్టి పార్టీ గుర్తును వారికే కేటాయించింది.

ప్రధాని మోదీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఆరోపణలు చేసింది. అక్కడితో ఆగకుండా పీఎం మోదీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది టీఎంసీ. కేంద్ర ప్రభుత్వ నిధులతో మోదీ సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసం వాడుకుం టున్నారని ఆరోపణలు చేసింది. తాజాగా టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ సోమవారం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ప్రధాని నరేంద్రమోదీ మార్చి 15 తేదీన ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ పథకాల సంబంధించి ఓటర్లకు ఫోన్ సందేశం పంపారని మండిపడ్డారు. బీజేపీ ప్రధాన మంత్రి కార్యాలయాన్ని అడ్డుపెట్టుకొని ఓటర్లను ప్రలోభపెడుతోందని దుయ్యబట్టారు. 'ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఉపయోగించుకొని.. బీజేపీ ప్రభుత్వ ధనంతో ఓటర్లకు ఫోన్‌లో సందేశాలు పంపింది. మోదీకి అనకూలంగా ప్రభుత్వ పథకాల ద్వారా ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. ఈ చర్యలకు పాల్పడి మోదీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు'అని డెరెక్ ఓబ్రియన్ ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై ప్రధానిమోదీ, బీజేపీపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి అందించిన లేఖలో డెరెక్ కోరారు. ఈ సందేశాలు పంపడాకి అయ్యే ఖర్చును కూడా బీజేపీ, నరేంద్రమోదీ ఎన్నికల ఖర్చులో భాగం చేయాలని డెరెక్ ఓబ్రియన్ ఈసీకి విజ్ఞప్తి చేశారు. అయితే డెరెక్ ఆరోపణలు బీజేపీ తీవ్రంగా ఖండించింది. డెరెక్ ఈసీ, సుప్రీంకోర్టు వద్దకు వెళ్లిన అవి అసత్య ఆరోపణలని మండిపడింది. ఇలా చేయటం వల్ల టీఎంసీ వాళ్లు బెంగాల్ ప్రజల హృదయాలను గెలుచుకోలేరని ఎద్దేవా చేసింది. మోదీ పేరుతో పంపిన వాట్సాప్ సందేశంపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు.

బీజేపీ విస్తరణకు ఆయన ఎంతో కృషి చేసారు



సేలం: లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని 'నరేంద్ర మోదీ' దక్షిణ భారతదేశంపై దృష్టి సారించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమికి తమిళనాడు తన మద్దతును గట్టిగా ప్రకటించిందని మోదీ మంగళవారం ప్రకటించారు.

తమిళనాడులోని సేలంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బీజేపీ-ఎన్‌డీఏకు వేయాలని తమిళనాడు నిర్ణయించింది. తమిళనాడులో బీజేపీకి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మద్దతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తున్నాయని అన్నారు.

రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు దివంగత కేఎన్ లక్ష్మణన్.. రాష్ట్రంలో బీజేపీ విస్తరణకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నప్పుడు ప్రధాని ఉద్వేగానికి లోనయ్యారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆడిటర్ 'వీ. రమేష్'ను గుర్తు చేసుకున్నారు. పీఎంకేతో సీట్ల పంపకాల ఒప్పందం తరువాత ఎన్‌డీఏకు కొత్త శక్తి వచ్చిందని మోదీ అన్నారు.

ఏప్రిల్ 19న జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులోని డాక్టర్ ఎస్ రామదాస్ నేతృత్వంలోని పీఎంకేతో అంతకుముందు రోజు బీజేపీ సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ప్రాంతీయ పార్టీకి 10 కేటాయించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే అన్నామలై, పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్‌లు తైలాపురంలోని ఆయన నివాసంలో ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా ఈ ఒప్పందం అధికారికంగా జరిగింది.

ఫోన్ ట్యాపింగ్ తెలియదు.. వార్ రూమ్ తెలియదు'

హన్మకొండ: తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నేతలు కాంగ్రెస్, బీజేపీలో చేరుతున్న నేపథ్యంలో ఎర్రబెల్లి కూడా పార్టీ మారనున్నట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని తెలిపారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారం ఓ ఫేక్ అని స్పష్టం చేశారు. మంగళవారం ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడారు. 'నా రాజకీయ జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను. ప్రణీత్ రావు ఎవరో కుడా తెలియదు. ఆయన అమ్మమ్మ ఊరు పర్వతగిరి. నా పేరు చెప్పాలని ప్రణీత్‌రావు మీద ఒత్తిడి తెస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ తెలియదు.. వార్ రూమ్ కూడా నాకు తెలియదు. చాలా మంది నాయకులు పార్టీ వీడి పోతున్నారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసేవారు అధికార పార్టీలోకి పోతున్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేరు. ఎన్నికల కోసమే డ్రామా చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేరు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటే. నీళ్లు లేవు.. పంటలు ఎండిపోతున్నాయి. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, నాయకులు పోయినంత మాత్రాన ఏమీ కాదు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే మేము పోలీస్ స్టేషన్‌లో కూర్చుంటాం. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకుందాం.. గెలుపు, ఓటములు సహజం. ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదు'అని ఎర్రబెల్లి అన్నారు.

రూట్ మ్యాప్ సిద్ధం..

-మొదటి పేజి తరువాయి



రెట్టింపు ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్తోంది భారతీయ జనతా పార్టీ. ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా ప్రచార సభలు నిర్వహించగా.. ఎన్నికల కోడ్ రావడంతో పక్కా ప్రణాళికతో ప్రచార అస్త్రాలకు సానపెడుతోంది తెలంగాణ కమలదండు. ఎన్నికల ప్రచార వ్యూహల రూట్ మ్యాప్ సిద్ధం చేసి ప్రతీ గడపకు మోదీ నామాన్ని తీసుకెళ్లి విజయబావుట ఎగురవేయాలని సంకల్పంతో ముందుకెళ్తోంది. తెలంగాణ బీజేపీ ఎలక్షన్ క్యాంపెయిన్ కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు మెంబర్ లక్ష్మణ్ ఎప్పటికప్పుడు పార్టీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీలతో రివ్యూలు చేస్తున్నారు. గడప గడపకు మోదీ పదేళ్ల సంక్షేమ పాలన తీసుకెళ్లడమే లక్ష్యంగా క్యాంపెయిన్ రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉన్న పోలింగ్ బూత్‌లకు 32 వేల బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.

ఇంచార్జ్ సహ 21 మందితో బూత్ కమిటీలను నియమించారు. ప్రతీ మూడు పోలింగ్ బూత్‌లను కలిపి శక్తి కేంద్రంగా ఏర్పాటు చేశారు. బూత్ లెవెల్‌లో ప్రతీ ఓటర్‌ను కలిసేలా కమిటీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతీ మూడు కుటుంబాలకు ఒక ఇంచార్జ్‌ను నియమించడంతో పాటు 30 మంది ఓటర్లకు ఒక పన్నా ప్రముఖ్‌కు బాధ్యత అప్పగించారు. బీజేపీకి ఎన్నికల్లో కీలకమైన పన్నా ప్రముఖ్‌ల పాత్రను తెలంగాణలోనూ పటిష్టంగా వాడుకోవాలని చూస్తోంది. ఒక్కో పన్నా ప్రముఖ్ కనీసం 30 మంది ఓటర్లను కలిసి ఓటు వేయించేలా బాధ్యతలు అప్పగించారు. ప్రతీ ఇంటికి మోదీ చేసిన సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని.. మోదీ మేనియా నేపథ్యంలో మోదీ నామస్మరణతో ప్రతీ గడప బీజేపీకి మద్దతు తెలిపేలా ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డాలతో భారీ బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించి ప్రచారాన్ని మరింత హోరెత్తించాలని భావిస్తోంది. తెలంగాణలో ఎన్నికలకు దాదాపు 55 రోజుల సమయం ఉండటంతో ప్రతీ గ్రామానికి ప్రతీ ఇంటికి రీచ్ అవడానికి సమయం ఉందని బీజేపీ అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రతీ వర్గాన్ని కలిసి దేశంలో స్థిరమైన మోదీ సర్కార్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని నేతలు కోరనున్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనను నమ్మే పరిస్థితి లేదని.. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేయలేకపోయిన కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దండగ అంటూ బీజేపీ విమర్శనాస్త్రాలను ఎక్కు పెట్టనుంది.

టికెట్ టెన్షన్

-మొదటి పేజి తరువాయి

తీసుకుంటోంది. సామాజిక సమీక రణాలు, అంగ, అర్థబలం ఆధారంగా బలమైన నాయకులను బరిలో దించేందుకు కసరత్తు చేస్తోంది. మల్కాజిగిరి అభ్యర్థి విషయంలో రోజుకో పేరు తెరపైకి వస్తోంది. మొదట బండ్ల గణేష్ పేరు కూడా వినిపించింది. తర్వాత సినీనటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించినా, రెండు, మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే కొత్త వారు బరిలో ఉండేలా కనిపిస్తోంది. నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి పేర్లు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు పోటీలో ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. చేవేళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి పోటీ చేస్తారని తొలుత ప్రచారం జరిగిన సమయంలో బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను బరిలో నిలవడంతో రంజిత్‌రెడ్డి వెనక్కి తగ్గినట్లుగా చెబుతున్నారు. నాగర్ కర్నూలు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారికంగా ఆయన కాంగ్రెస్ లో చేరలేదు. అయినా ఆయన ప్రయత్నాలు ఆయన చేసుకుంటున్నారు. ఆయన నేరుగా కాంగ్రెస్ హైకమాండ్ తో టచ్ లో ఉన్నారు. నాలుగు, ఐదు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నా.. వికారాబాద్ జెడ్పీ చైర్మెన్ సునీతా మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిలో ఎవరికో ఒకరికి టికెట్టు దక్కేలా కనిపిస్తోంది. చేవెళ్ల సీటు ఆశించి పార్టీలో చేరిన సునీతా మహేందర్‌రెడ్డికే మల్కాజిగిరి టికెట్ కేటాయిస్తారని చర్చ నడుస్తోంది. కొసమెరపేమిటంటే.. మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా తన కుమారుడు భద్రారెడ్డి కోసం డీకే శివకుమార్ ద్వారా ప్రయత్నిస్తున్నారు.

లోక్ సభ ముంగిట 'కారు' బేజారు..

-మొదటి పేజి తరువాయి

లోక్ సభ ఎన్నికలు తర్వాత కేసీఆర్ జిల్లాల్లో పర్యటించి పార్టీ నేతలు, కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహించాలని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఏవిధంగా వ్యవహరిస్తారు అనేది వేచి చూడాల్సిందే. రాజకీయ అంటేనే చదరంగం లాంటింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఒక్కోసారి తిరుగులేని అధికారం కట్టబెడితే.. ఇంకోసారి పాతాలంలోకి నెట్టేస్తోంది. మొత్తం రాజకీయ ఉనికినే ప్రశ్నార్థంగా మార్చేస్తుంది. రాజకీయాల్లో తిరుగులేని మహామహ నేతలే పరాజయం పాలై గుణపాఠాలు నేర్చుకున్నారు. అయితే ఇప్పుడు ఆ ప్రస్తావన అంతా బీఆర్ఎస్ పార్టీ గురించే. తెలంగాణ ఉద్యమ పార్టీగా పదేళ్లు అధికారంలోకి చెలాయించి ఢిల్లీనీ సైతం వణికించిన పార్టీగా బీఆర్ఎస్ బలమైన గుర్తింపు ఉంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్నే ఢీ అంటే ఢీ అనే స్థాయిలో బీఆర్ఎస్ తన ప్రభావం చాటుకుంది. కానీ ఇటీవల ఎన్నికల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 సీట్లు గెలుచుకొని ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఊహించని పరిణామం అటు కేసీఆర్ కు, ఇటు బీఆర్ఎస్ పార్టీకి జీర్ణించుకోలేని విధంగా చేసింది. ప్రతిపక్ష పార్టీగా అసెంబ్లీ బలమైన వాణి వినాలనిపించుకుంటున్న తరుణంలో కాళేశ్వరం, లిక్కర్ స్కామ్ ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికలు సమీంచడంతో ఉద్యమ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇన్నాళ్లు పదేళ్ళ అధికారంలో ఉన్న నేతలంతా చేజారిపోతుండటంతో బీఆర్ఎస్ నేతల్లో అయోమయం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం, గ్రేటర్ హైదరాబాద్ లో బొంతు రామ్మోహన్, బాబా ఫసియొద్దిన్, కీలక కార్పొరేటర్లు హస్తం గూటికి చేరుకొని బీఆర్ఎస్ కు ఊహించని షాక్ ఇచ్చారు. ఇక మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరుతారనే వార్తలు గుప్పుమంటున్నారు. అదే దారిలో చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

తెలంగాణ, ఏపీలోని చంద్రబాబు ఇళ్ల వద్ద టీడీపీ శ్రేణుల ఆందోళన

హైదరాబాద్/గుంటూరు: తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకున్న నివాసాల వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టికెట్ పంచాయితీలతో పలు నియోజకవర్గాలకు చెందిన నేతలు, కార్యకర్తలు భారీగా ఆ నివాసాల దగ్గర ఆందోళనకు దిగారు. విజ్ఞప్తి చేసేందుకు వస్తే తమను పార్టీ అధినేతను కలవనీయకుండా అడ్డుకుంటున్నారని నినాదాలు చేస్తున్నారు. ఇటు జుబ్లీహిల్స్ నివాసం.. టీడీపీలో ఆలూరు నియోజకవర్గ టికెట్ పంచాయితీ రాష్ట్రం దాటి హైదరాబాద్‌కు చేరింది. మాజీ ఎమ్మెల్యే, ఆలూరు టీడీపీ ఇంఛార్జి కోట్ల సుజాతమ్మకు టికెట్ ఇవ్వాలని చంద్రబాబు నివాసానికి ఆమె అనుచరులు తరలి వచ్చారు. ఆలూరులో పాతికేళ్లుగా టీడీపీ అభ్యర్థులు ఓడిపోతూనే ఉన్నారని.. ఈసారైనా గెలిపించుకునేందుకు గట్టిగా ప్రయత్నిస్తామని వాళ్లు అంటున్నారు. ఈ క్రమంలో చంద్రబాబును కలిసి వినతి పత్రం ఇస్తామని చెప్పగా.. పోలీసులు అందుకు అనుమతించలేదు. దీంతో సుజాతమ్మకు అనుకూల నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. అటు ఉండవల్లి నివాసం వద్ద.. చంద్రబాబు నివాసం వద్ద కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్ భాషా అనుచరుల ఆందోళనకు దిగారు. కదిరి టిక్కెట్ అత్తర్ చాంద్ భాషాకే ఇవ్వాలని పట్టుబట్టారు. ఈపాటికే కదిరి టికెట్‌ను టీడీపీ అధిష్టానం కందికుంట ప్రసాద్ సతీమణి యశోద దేవికి టీడీపీ కేటాయించింది. అయితే.. చాంద్‌భాషా ఐదేళ్లుగా నియోజకవర్గంలో కష్టపడుతున్నారని.. అన్యాయం చేయొద్దని ఆయన అనుచరులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ కదిరి టికెట్ కుదరని పక్షంలో.. హిందూపురం ఎంపీ టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని చెబుతున్నారు. అయితే టీడీపీ మాత్రం నో అంటోంది. ఈ క్రమంలో.. ఇవాళ ఉండవల్లి నివాసం వద్ద చంద్రబాబు తనయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను కదిరి టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. చాంద్‌భాషాకి టికెట్ ఇస్తే టీడీపీ తప్పక గెలుస్తుందని లోకేష్‌తో కార్యకర్తలు చెప్పగా.. ఎవరు గెలుస్తారో.. ఎవరు ఏం చేశారో మాకు తెలుసు. గొడవలొద్దు. అక్కడ టికెట్ గెలవాలి మీరు వెళ్లి పని చేయండని లోకేష్ చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో కార్యకర్తలు తమ ఆందోళన కొనసాగిస్తున్నట్లు సమాచారం.

ప్రణీత్‌రావు విచారణలో వెలుగులోకి సంచలనాలు

హైదరాబాద్: మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు వ్యవహారంలో విచారణ కొనసాగుతోంది. ఎస్ఐబీలోని టాపింగ్ డివైజ్ మొత్తాన్ని ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. మరోసారి పనికిరాకుండా.. డివైజ్‌ను ధ్వంసం చేసి అందులో హార్డ్ డిస్క్ మొత్తాన్ని పగలగొట్టినట్లు తేలింది. అడవుల్లో పడేసిన డివైజ్‌లను స్వాధీన పరుచుకునేందుకు పోలీసుల ప్రయత్నిస్తున్నారు. మరో వైపు ప్రణీత్‌రావు వెనకాల మీడియా సంస్థ యజమాని ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక మీడియా సంస్థ యజమాని ఇచ్చిన నెంబర్లను ట్యాప్ చేసిన ప్రణీత్ రావు.. ఆ మీడియా సంస్థ యజమాని దగ్గర ఏకంగా ఒక సర్వర్ పెట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. మరొక రెండు సర్వర్ లను రెండు చోట్ల పెట్టినట్లు గుర్తించారు. వరంగల్‌తో పాటు సిరిసిల్లలో సర్వర్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది. బీఆర్ఎస్ కీలక నేత ఆదేశాలతో ప్రణీత్ రావు సర్వర్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు.

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

తెలంగాణలో ఈరోజు, రేపు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చునని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఈరోజు ఆదిలాబాద్ లోని కొన్ని ప్రాంతాలు, కొమురంబీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురవవచ్చునని... గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రేపు ఆదిలాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు కొమురంబీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. ఎల్లుండి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్

-మొదటి పేజి తరువాయి

సీపీ రాధాకృష్ణన్ బుధవారం ఉదయం 11:15 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్‌తో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా తమిళిసై గవర్నర్ పదవికి రాజీనామా చేయడంతో ఆ బాధ్యతలను రాధాకృష్ణన్‌కు అప్పగించినట్లు రాష్ట్రపతి భవన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. పూర్తి స్థాయి గవర్నర్లను నియమించే వరకు తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను నిర్వర్తించాలని రాధాకృష్ణన్‌ను కోరుతూ రాష్ట్రపతి భవన్ ఓ లేఖ విడుదల చేసింది.

రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతు ప్రయోజనాలు పట్టవు: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్న హరీశ్ రావు

పంటనష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

బీఆర్ఎస్ హయాంలో పంట నష్టపోతే కేసీఆర్ స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారన్న హరీశ్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతు ప్రయోజనాలు పట్టవని.. ఇకనైనా వారు మేల్కొని అన్నదాతకు అండగా నిలబడాలని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందని... పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగళ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గతంలో అకాలవర్షాలతో రైతులు నష్టపోతే, బీఆర్ఎస్ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారని... అక్కడికక్కడే ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారన్నారు. ఇప్పుడు రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని... ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

ఇసిపై మోడీ ప్రభావం

ఎన్నికల తేది, తదితర కార్యక్రమం వెలవడునున్న తరుణంలో ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తి అయినందున పోస్ట్ వేకెంటుగా ఉంది. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆయన ఒక్కరే రాబోయే లోకసభ ఎన్నికలను నిర్వహిస్తారా అన్న మీమాంస తలెత్తిన సమయంలో ప్రధానమంత్రి గురువారం మధ్యాహ్నం ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. సుఖ్బీర్ సింగ్ సంధు (ఉత్తరాఖండ్), గ్యానేశ్వర్ కుమార్ (కేరళ)ఎన్నికల కమిషనర్ గా వ్యవహరిస్తారు. కేవలం ప్రధానమంత్రి మోడీ మాట మాత్రమే చెల్లుబాటు అయ్యే రీతిలో ఈ నియామకాలు జరిగిపోయాయి. ఇంతకుముందు ఎన్నికల కమిషనర్ ను నియమించే కమిటీలో ప్రధానమంత్రి తోపాటు లోక సభ ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ కమిటీలో స్థానం ఉండటం మోడీకి ఇష్టం లేదు. అందుకే, గత మార్చిలో సుప్రీంకోర్టు నిర్దేశించిన సుప్రీంకోర్టు మాట చెల్లకుండా చేయడానికి మోడీ ప్రభుత్వం హడావుడిగా ఎన్నికల కమిషనర్ల నియామక విధివిధానాల చట్టాన్ని మార్చివేసింది. అంతేకాకుండా ఆ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్థానం లేకుండా చేసారు. కొత్త కమిటీలో ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యుడు ఒకరు ప్రతిపక్ష నాయకుడు మాత్రమే సభ్యులుగా ఉంటారు.అయితే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా స్థానం లేకుండా చట్టం తీసుకురావడాన్ని సవాల్ చేస్తూ ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ కూడా సుప్రీంకోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై రేపు విచారణ జరగవలసిన సమయంలో అర్జెంట్గా మోడీ ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియమాకాన్ని హడాహుడిగా పూర్తి చేశారు.ఈ కమిటీలో సభ్యుడైన లోక్ సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు అధీర్ రంజన్ కొత్త చట్టం తీసుకురావడాన్ని వ్యతిరేకించారు.అంతే కాక గురువారం జరిగిన నియామక పద్ధతి మీదకూడా అభ్యంతరాలు లేవవనెత్తుతూ ఒక అసమ్మతి పత్రాన్ని సమర్పించాడు. అయితే ఈ అసమ్మతి పత్రాన్ని ఖాతరు చేసేవారెవరు? అసమతి తెలియజేశాను అన్న ఆత్మ సంతృప్తి మాత్రమే ఆ ప్రతిపక్ష నాయకుడికి దిక్కింది.ఈ ముగ్గురు సభ్యులలో ఇద్దరు ప్రభుత్వానికి చెందిన వారే కనుక ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ఇక అసమ్మతికి, భిన్న అభి ప్రాయానికి తావుండే అవకాశం లేదు. కనుక మోడీ మాటే అంతటా, అన్నివేళలా చెల్లబాటు అవుతుంది.ఈ ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ గురువారం సమావేశం అయింది.దీనికి అనుసరించిన తీరు అందులో ప్రస్తావనకు వచ్చిన పేర్లు కూడా అంతా ఒక పథకం ప్రకారమే గుట్టుగా జరిగి పోయినట్లు స్పష్టంగా కనపడుతుంది. అధీర్ రంజన్ చౌదరి బుధవారం అర్ధరాత్రి ఢిల్లీకి చేరుకున్నారు.ఆయనకు గురువారం మధ్యాహ్నం సమావేశం ఉంటుందని సమాచారం అందించారు. ఆయనకు 212 మంది పేర్లతో కూడిన ఒక జాబితాను పంపించారు. అంత తక్కువ సమయంలో పొడవైన జాబితా పరిశీలించి ఒక అభిప్రాయం చెప్పడం కష్టం. లేదా అభ్యంతరాలు చెప్పే అవకాశం అంటూ ఉండదు కనుక,ఈ జాబితాను షార్ట్ లిస్ట్ చేసిన జాబితా పంపాలని కోరితే, సరిగ్గా సమావేశం జరగటానికి కొద్దిగా ముందు ఆరుగురి పేర్లతో ఒక లిస్ట్ పంపించారు. ఈ కమిటీలో సభ్యుడైన ప్రతిపక్ష నాయకుడి మాటకు ఎట్టి పరిస్థితుల్లోనూ విలువ ఇవ్వకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలా లాంచన చర్యతో ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రభుత్వం అనుకున్నట్టే నియామకాలు కూడా జరిగిపోయాయి. ఎన్నికల సంఘంలో సభ్యులుగా ఎవరైతే నేమి అన్న అహంకార ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అలాగే తన మాటకు తిరుగుండదని కాబోలు సిబిఐ విజిలెన్స్ కమిషన్ కన్నా ఎక్కువ స్వతంత్ర ప్రతిపత్తితో మెలగవలసిన వ్యవస్థ ఎన్నికల కమిషన్ ది. కేంద్ర దర్యాప్త సంస్థలు ఏలాగు మోడీ గుప్పెట్లోనే ఉన్నాయి అనే విషయం ప్రతి రోజూ సర్వత్రా వినపడే విషయమే.భారత రాజ్యాంగం ఎన్నికల కమిషన్కు ఒక విశేషమైన ప్రత్యేక ప్రతిపత్తి స్థానాన్ని కల్పించింది. ఆ కమిషన్ వ్యవహారంలో ప్రభుత్వం చేసుకోవడానికి వీలుండదు. ఇలాంటి వెసులుబాటు ఉంటేనే కానీ, మన ప్రజాస్వామ్యానికి గుండెకాయవంటి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగదు.కానీ ఎన్నికల ప్రక్రియ క్రమం అంతా తన ఇష్టాను సారమే జరగాలన్నది మోడీజీ పంతమైనప్పుడు రాజ్యాంగాన్ని మాత్రం ఆయన ఏలా ఖాతర్ చేస్తారు ? ఏ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో, అంతా మోడీ ఇష్ట ప్రకారమే జరగడం మొదలయి చాలా కాలమే అయింది. గత బెంగాల్ శాసనసభ ఎన్నికలు నిర్వహించిన తీరు దీనికి ప్రబలమైన ఉదాహరణగా చెప్పుకోవాలి. మోడీజీకి కావలసింది రాజ్యాంగ పరిరక్షణా వ్యవస్థలు కావు. తన మాట తూచా తప్పకుండా పాటించే విధేయ సంస్థలే కావాలి.2019 ఎన్నికల్లో మోడీ, అమిత్ షా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించాలన్న ఫిర్యాదులు వస్తే అప్పటి ఎన్నికల కమిషన్ అధిపతి 'అశోక్ లవాస' ఏదో చర్య తీసుకోవాలన్న ఆలోచన చేస్తే ఆయన కుటుంబంపై సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించారు.ఆయన ఒత్తిడులను తట్టుకో లేక విధిలేని పరిస్థితుల్లో ఆయన తన పదవికి రాజీనామా చేసి పోయేదాకా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడులు తెచ్చింది. లవాసాను అక్షరాల ఎన్నికల కమిషనర్ పదవినుంచి తరిమేశారు.ఈ నేపథ్యంలో కొత్త కమిషనర్లు కచ్చితంగా మోడీ మనస్సు ఎరిగి నడుచుకొనే వారే అయి ఉంటారేమో చూడాలి.

సైన్స్ పితామహుడు న్యూటన్

అధునిక సైన్సును కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు న్యూటన్. గణిత శాస్త్రంలోనూ అంతటి ప్రతిభాశాలి, ప్రభావశీలి మరొకరు లేరు. ఆయన కాలంలో ఆయనను ప్రకృతి తాత్వికులుగా పిలిచేవారు. మానవ ప్రపంచానికి విశ్వ రహస్యాలను విడమర్చి చెప్పిన "సర్ ఐజాక్ న్యూటన్" ఒక ఆంగ్ల భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఆయన ఓ సిద్ధాంత కర్త, తత్వవేత్త కూడా. ప్రకృతి సిద్ధమైన తత్వ శాస్త్రం సైన్సుగా ఎలా పరిణామం చెందిందన్న అంశంపై చేసిన ఎనలేని కృషికిగానూ ఆధునిక ప్రపంచం ఆయనను "సైన్సు పితామ హుడు"గా కీర్తించింది. ప్రపంచం లోనే మేటి శాస్త్రవేత్తల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. ఈ రోజు అంతరిక్షంలోకి రాకెట్లలో రివ్వున దూసుకెళ్తున్నామంటే, అందుకే న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే కారణం. విశ్వ రహస్యాలను మానవాళికి విశ్లేషించి చెప్పిన న్యూటన్ జనవరి 4, 1643వ సంవత్సరంలో ఇంగ్లండ్కు దగ్గర్లో గల ఉల్తోప్ అనే గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. న్యూటన్ చిన్నప్పుడు స్కూల్లో చదువుకంటే ఇతర సైన్సు పుస్తకాలు చదవటం, పెద్ద వస్తువుల్ని చూసి వాటినే చిన్న సైజులో తయారు చేయటం లాంటి పనులు చేస్తుండేవారు. అలా చిన్న చిన్న మిషన్లు, నీటి గడియారం, ఎండలో పనిచేసే గడియారం లాంటివి కూడా ఆయన తయారు చేశారు. ఆయన చేతిలో రూపుదిద్దుకున్న ఈ వస్తువులన్నీ ఇప్పటికీ లండన్ రాయల్ సొసైటీ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయి. గణితంలో న్యూటన్ ఆసక్తి చూసిన ఒక ఉపాధ్యాయుడు, న్యూటన్ను ఉన్నత విద్యను అభ్యసించడానికి విశ్వ విద్యాలయానికి పంపండని న్యూటన్ తల్లికి గట్టిగా చెప్పారు. ఆ ఉపాధ్యాయుడు న్యూటన్ విద్యకు అయ్యే ఖర్చును భరించటానికి అంగీకరించారు. న్యూటన్ జూన్ 1661 లో ఉన్నత విద్య కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో చేరిన న్యూటన్.. గణిత, భౌతిక, ఖగోళ శాస్త్ర పరిశోధనలపై మక్కువ పెంచుకున్నారు. చిన్నతనంలో చెట్టు నుంచి రాలిన యాపిల్ను గమనించిన న్యూటన్ అందుకు కారణాన్ని అన్వేషించే క్రమంలో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. లైబ్రరీ లో చాలా సమయం అతను పుస్తక పఠనంలో గడిపేవారు. పూర్తి సమయం లెక్కలు మరియు భౌతిక శాస్త్రం అభ్యాసానికే వినియోగించారు. ఒక్కొక్కసారి తిండి నిద్ర కూడా మరిచే వారు. న్యూటన్ యూనివర్సిటీలో గ్రీకు, లాటిన్, హిబ్రు భాషలను, లాజిక్, జ్యామితి మరియు త్రికోణమితి లను ఎంచుకున్నారు. లైబ్రరీలో న్యూటన్ తరచుగా మేధావులైన కెప్లర్ మరియు ఇతరులు రాసిన / తయారు చేసిన గొప్ప ప్రయోగాలపై అధ్యయనం చేసేవారు. ఆ తరువాత అక్కడే ప్రొఫెసర్గా నియమితుడైన న్యూటన్, 1667లో పరావర్తన దూరదర్శినిని నిర్మించి సంచలనం సృష్టించారు. ప్రొఫెసర్ న్యూటన్ విశ్లేషణాత్మక జ్యామితి, బీజగణితం, మరియు క్యాల్కులస్ రంగాలమీద తన దృష్టి సారించారు. బైనామినల్ సిద్ధాంతం, అనంతం సిరీస్ విస్తరణ కోసం కొత్త పద్ధతులు, %టశ్రీబఞఱశీఅం% యొక్క ప్రత్యక్ష మరియు విలోమ పద్ధతులు - ఇవీ ఆ కాలంలో ఆయన చేసిన ప్రధాన ఆవిష్కరణలు. న్యూటన్ 1665 నుండి 1666 వరకు కాంతి అధ్యయనం మీద దృష్టి కేంద్రీకరించారు. భూమి, చంద్రుడు, గ్రహాలు, సూర్యుడు సహా విశ్వంలోని వస్తువులపై గురుత్వ శక్తి ఎలా పని చేస్తుందో వివరిస్తూ విశ్వ గురుత్వ నియమాన్ని ప్రతిపాదిస్తూ, గమన సూత్రాలను నిర్వచించారు. గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించారు. తరువాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఆయన పరిశోధన ఫలితాలే పునాదిగా ఉన్నాయి. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాల మీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు. దీంతో సూర్య కేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలిగి పోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్ స్టయిన్ వచ్చేదాకా మూడు దశాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధి పత్యంగా ఏలిన మేధావి ఐసాక్ న్యూటన్. ఇప్పటికీ ఆయన చలన సూత్రాలు కొన్ని పరిమితులకు లోబడి సజావుగా పనిచేస్తోనే ఉన్నాయి. (1).మొదటి సూత్రము... "బాహ్యబల ప్రయోగము లేనంత వరకు చలన స్థితిలో ఉన్న వస్తువు చలన స్థితిలోను, నిశ్చల స్థితిలో ఉన్న వస్తువు నిశ్చల స్థితిలోనూ ఉంటుంది". ఈ వస్తు ధర్మాన్ని జడత్వము అంటారు. (2).రెండవ సూత్రము... "ఒక వస్తువు ద్రవ్య వేగంలోని మార్పు ఆ వస్తువు పై ప్రయోగించిన బలానికి అనుపాతముగా ఉంటుంది. మరియు ఆ బలం ప్రయోగించిన దిశలో ఉంటుంది". (3).న్యూటన్ మూడవ నియమం..."చర్యకు ప్రతి చర్య సమనంగా ఉండి వ్యతిరేక దిశలో పనిచేయును". భౌతిక శాస్త్ర భావనలను వివరిస్తూ "ప్రిన్సిపియా మేథమేటికా" అనే గ్రంథాన్ని రచించారు. కాంతిపై న్యూటన్ చేసిన పరిశోధనల ఫలితంగా "దృశాశాస్త్రం" పుట్టింది.మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ, గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు.ఆయనకు 1672లో రాయల్ సొసైటీ ఫెలోషిప్ లభించింది. అప్పటి వరకూ ప్రకృతి శాస్త్రంలో ఒక భాగంగా ఉన్న భౌతిక శాస్త్రాన్ని న్యూటన్ ఆవిష్కరణలు, సిద్ధాంతాల వల్ల ప్రత్యేక శాస్త్రంగా గుర్తించారు. అందుకే న్యూటన్ను "భౌతిక శాస్త్ర పితామహుడు" అంటారు. 1705లో బ్రిటిష్ ప్రభుత్వం "సర్" అని బిరుదునిచ్చి సత్కరించింది. ఇక అప్పటి నుంచి ఐజాక్ న్యూటన్ "సర్ ఐజాక్ న్యూటన్"గా పేరెన్నిక గన్నారు. తరువాత కూడా ఎన్నో మైలు రాళ్లను అధిగమించిన న్యూటన్ తన 85 సంవత్సరాల వయస్సులో మార్చి 20, 1727న మరణించారు.

అమలైకాదశి ప్రాశస్త్యం

హిందూ దేశంలో ఏటా జరుపుకునే పబ్బాలలో, పండగలలో ఒక్కొక్కనాడు ఒక్కో వృక్ష పూజ ఆచరణలో ఉంది. బిల్వపత్రం, శమీ వృక్షం, ఆమ్రపుష్పం, అలాగే అమలక ఫల విని యోగం చేయడం సాంప్రదాయసిద్ధంగా వస్తున్నది. కార్తీకం నుండి చైత్రం వరకు ఆరు మాసాలలో అమలకిని పచ్చి దానిని ఏదో విధంగా వాడాలని పెద్దల నిర్దేశం. ఏడాదిలో వచ్చే ఏకాదశు లు విష్ణువు చర్యలను బట్టి శయ నైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశిబీ వ్రత నియమాలను బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రైకాదశి ఏర్పడగా, ఒక "పండు" (ఉసిరిక)తో సంబంధించి ఏర్పడింది ఒక్క అమలకి ఏకాదశి మాత్రమే. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షంలోని ఏకాదశి తిథి నాడు అమలకీ ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. ఫాల్గుణ మాసంలో హోలీ పండుగకు ముందు వచ్చే ఏకాదశిని అమలక ఏకాదశి లేదా అమలకి ఏకాదశి అంటారు. ఈ రోజు ఉసిరి చెట్టుకు విశేష పూజలు చేస్తారు. విష్ణు మూర్తి ఈ రోజు ఉసిరి చెట్టులో కొలువుతీరి ఉంటాడని పురాణాలు చెపుతున్నాయి. అంతేకాదు లక్ష్మి దేవి, కుబేరుడు ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు సమీపంలో నివాస ముంటారని ప్రతీతి. రాధా కృష్ణులు కూడా హోలికి ముందు వచ్చే ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు కింద రాసలీలలాడుతూ ఉంటారని మన పురాణగాథలు చెపుతున్నాయి. స్మృతి కౌస్తుభం, కృత్యసార సముచ్చయం, తిధితత్వం మున్నగు గ్రంథాలు కార్తీక మాసంలో అమలకి వృక్ష మూలాన ఉసిరిక కాయలతో, ఉసిరిక పత్రితో దైవారాధన చేయాలని, తులసితో పాటు కాయతో కూడిన ఉసిరిక కొమ్మను పూజించాలని, ఉసిరిక చెట్టు నీడన అన్నం వండాలని, ఉసిరిక పండ్లు కలిపిన నీటితో స్నానం చేయాలని, పూర్ణిమ నాడు ఉసిరిక ఫల దానం చేయాలని, శిరస్సు, ముఖం హస్తం, దేహమందు ఉసిరిక పండు ధరించా లని వివరిస్తున్నాయి. ఉసిరిక చెట్టు నీడ సోకే కొలనులో స్నానం చేయాలని, ఉసిరిక మాని కింద అరుగుమీద ఆవాసం, పూజ, భోజనం చేయాలని పెద్దల ఉవాచ, అలాగే ఫాల్గున మాసంలో మళ్ళీ ఉసిరిక వినియోగం ఉంది. "అమలకే వృక్షే జనార్ధనః" అని అమదేర్ జ్యోతిషి మున్నగు గ్రంథాలు పేర్కొంటున్నాయి. అమ లక వృక్షం జనార్ధన స్వరూపమని, దాని కింద ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని శాస్త్ర వచనం. ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు అమలకీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి తెలుపుతున్నది. సంస్కృతంలో అమలకానికి గల పర్యాయ పదాలు...అమలకం గుణమును ధరించునదిబీ ధాత్రి - దాది వంటిదిబీ వయస్థ - వయస్సున నిలుపునదిబీ ఫలరవ - సారవంత మైనది. అమృత - అమృతం వంటిది. శీతఫలి - శీతవీర్యము కలది. ప్రాణమును నిలుపునది కనుక ఉసురుకాయ అనునది సార్ధక నామ మని కొందరి భావన. ఒక పేద ఇల్లాలు ఉసిరికాయలు భిక్ష పెట్టగా, ఆది శంకరులు కనక ధారాస్తవం చెప్పి బంగారు ఉసిరి కాయల వర్షం కురిపించారని చెపు తారు. ఇక వైద్యోపయోగానికి వస్తే... షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలు దీనిలో ఉన్నాయి. ఇది మహత్తర ఓషధీ గుణం కలది. అమృతా ఫలమనే గ్రంథంలో దాని ఔషధీ గుణాలు, ఫల జాతులు గ్రంథంలో సర్వాంగా ల యొక్క వైద్య, పారిశ్రామిక ఉపయోగాలు, వాగ్భటంలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్స ఉపయోగాలు విపులీకృతమై ఉన్నాయి. "కరతలామలకము" అనే సామెత తెలియని వారుండరు. అనగా అరచేతిలోని ఉసిరి కాయ. ప్రాచీన ఆర్యజ్యోతిర్విద్వాంసులు ఉసిరి కాయను భూగోళమునకు ఉపమగ చూపించారు. అంటే అరచేతి అమలకము వలె గోళ సర్వస్వము ను తెలుసుకున్న వారైనట్లు చెప్పారు. విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా ఉంటే కరతలామ లకమనే సామెతను ఉపయోగి స్తారు. సర్వ ప్రపంచ సదృశమై, భగవత్ స్వరూపమై ఉన్నందునే అమలకము దానము నకు ముఖ్యముగా వ్యవహరించ బడుతున్నది.

అలనాటి పౌరాణిక చిత్ర రాజం...

తెలుగు చిత్ర సీమలో అజరామరంగా నిలిచిన అలనాటి మేటి పౌరాణిక చిత్రం భూ కైలాస్ మార్చి 20కి 66 వసంతాలు పూర్తి చేసుకుంది. నేటికీ అద్భుత చిత్ర రాజంగా తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయింది. ఎ.వి.ఎం. సంస్థ నిర్మించిన ఎన్నో ఆణి ముత్యాల్లో అజరామరంగా నిలిచిపోయిన పౌరాణిక చిత్రం 1958లో విడుదలైన 'భూకైలాస్. అలనాటి తెలుగు సినీ అగ్ర కథానాయకులు అయిన ఎన్టీఆర్ ఏఎన్నార్, కథా నాయిక జమున, బి. సరోజా దేవి, ప్రతి నాయకుడు ఎస్వీ రంగారావు, వృద్ధ పాత్రల సోషలిస్టు హేమలతల మేలు కలయికతో నిర్మితమైన పౌరాణిక చిత్ర రాజం న భూతో న భవిష్య తిగా నిలిచింది. భూకైలాస్ కథను 1958లో అదే ఏ.వి.యం. సంస్థ తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నిర్మించింది. తెలుగు చిత్రంలో యన్.టి.రామారావు (రావణా సురుడు), అక్కినేని నాగేశ్వరరావు (నారదుడు), జమున (మండోదరి), ఎస్.వి.రంగారావు (మండోదరి తండ్రి), హేమలత (కైకేయి) ప్రధాన పాత్రలు పోషించగా కన్నడ చిత్రంలో రాజ్ కుమార్, కల్యాణ్ కుమార్, బి.సరోజాదేవి, నటించారు. కన్నడ చిత్ర రంగంలో నటుడు, దర్శకుడుగా వినుతికెక్కిన ఆర్.నాగేంద్రరావు ఆ రోజుల్లో విజయవంతంగా ప్రదర్శించిన నాటకం 'భూకైలాస్', దాని ఆధారంగా ఏ.విమెయ్యప్పన్ 1940లో తెలుగులో 'భూకైలాస్' చిత్రాన్ని నిర్మించారు. దానికి మరాఠీకి చెందిన సుందరరావు నడకర్ణి దర్శకుడు, నిర్మాత తమిళుడు, నటీనటులు కన్నడకు చెందిన ఆర్.నాగేంద్రరావు, యం.వి. సుబ్బయ్య నాయుడు, లక్ష్మీబాయి ప్రధాన పాత్రధారులు. కథను అత్యంత రసవత్తరంగా తెరకు అనువదించారు దర్శకుడు కె.శంకర్. 1940 నాటి చిత్రానికి ఆర్.సుదర్శనం, ఆయనతో బాటు ఆర్.గోవర్ధనం కూడా కలిసి సంగీతా న్ని అందించారు. రావణుని కాలం నాటి సెట్స్ ను అందంగా తెరపై ఆవిష్కరించిన ఘనత కెమెరామన్ మాధవ్ కే దక్కుతుంది. 1958 నాటి రెండవ సినిమాలో రావణా సురుడుగా ఎన్.టి.రామారావుబీ నారదుడుగా అక్కినేని నాగేశ్వర రావుబీ మండోదరిగా జమునబీ మయాసురుడు (మండోదరి తండ్రి)గా ఎస్.వి.రంగారావుబీ కేకసి (రావణుని తల్లి)గా హేమ లతబీ పరమ శివుడుగా నాగ భూషణంబీ పార్వతీ దేవిగా బి.సరోజాదేవిబీ అద్భుత నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. సముద్రాల రాఘవాచార్య కథ, గీత, సంభాషణా రచయితగా చేసిన కృషి ఆయన ప్రతిభకు పరాకాష్టగా నిలిచింది. 'రాముని అవతారం రఘుకుల సోముని అవతారం' అనే ఒక్క పాట తార్కాణంగా నిలుస్తుం ది. ఈ పాటలో రాముని అవతార వైశిష్ట్యాన్ని చూపించారు. 'దేవదేవ ధవళాచల మందిర', 'జయజయ మహాదేవా', 'తగునా వరమీయా ఈ నీతి దూరునకు..' వంటి పాటలు ఘంటసాల వెంకటేశ్వర రావు గళంలో జీవం పోసుకున్నాయి. 'సుందరాంగా అందుకోరా', 'మున్నీట పవళించు నాగశయనా' వంటి పాటలు కూడా ఆణి ముత్యాలే. ఆర్.సుదర్శనం, ఆర్.గోవర్ధనం కలసి ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రాన్ని మరపురాని మనోజ్ఞ దృశ్య కావ్యంగా మలచిన ఘనత దర్శకుడు కె.శంకర్కు దక్కుతుంది. 'భూకైలాస్' చిత్ర నిర్మాణం జరుగు తున్న సమయం లోనే ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ పుట్టువు నొందడం గుర్తుండే విషయం.

పెద్దమ్మ గూడెం ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు

వాస్తవ నేస్తం,పటాన్చెరు: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కు ఘటం, బోనం సామాగ్రిని ఎదుర్కొని అమ్మవారి ఆలయం వరకు శివసతులతో, డోలు సప్పులతో గ్రామ ప్రజలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు.

మట్కా నిర్వాహకుని అరెస్ట్



వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: మట్కా నిర్వహిస్తున్న నిర్వాహ కొన్ని పోలీసులు పట్టుకున్నారు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా రూపుమాపలనే జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ని బృందం ఈరోజు సాయంత్రం స్థానిక ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్షిద్ నగర్ ఏరియా నందు మట్కా నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి మట్కా నిర్వహిస్తున్న నిందితుడు అబ్దుల్ సలాం పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మట్కా చిట్టీలు, రూ 4330/- నగదు స్వాధీనం చేసుకొని ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాల రూపు మాపడమే లక్ష్యంగా సిసిఎస్ బృందం 24 గంటలు అప్రమత్తతో విధులు నిర్వర్తిస్తుందని, జిల్లాలో ఎటువంటి సమాచారానైనా చంద్రశేఖర్ సిసి ఎస్ ఇన్స్పెక్టర్ 8712659965 నంబర్ కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చుని, సమాచారం అందించిన వారి వివరాలను గోపంగా ఉంచుతామని తెలిపారు.

అత్యాశకు ఆశపడి జైలు పాలు

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: అత్యాశకు పడి ఓ మహిళ జైలు పాలు అయింది. జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలం మాకోడ గ్రామంలో ఈనెల 11 వ తేదీన నిమ్మల రవికాంత్ రెడ్డి ఇంట్లో పట్టపగలు చోరీ జరిగిందన్న పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన అదే గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ అరెస్టు చేశారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి కి తాళం చెవి వేసి తాళం చెవి ఇంటి ముందు ఉన్న గూట్లో పెట్టడాన్ని గమనించి సదరు మహిళ ఎవరు లేని సమయంలో ఆ ఇంటి లోనికి ప్రవేశించి బీరువాలో గల సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.40 వేల నగదును దొంగలించినట్లు సీఐ తెలిపారు. మహిళ వద్ద నుండి బంగారు ఆభరణాలను, 39 వేల నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. దొంగతనానికి పాల్పడిన మహిళను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ సోషల్ మీడియా టీం

వాస్తవ నేస్తం,పటాన్చెరు: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం, పెద్దమ్మ గూడెం గ్రామంలో జరిగిన రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవానికి తెలంగాణ ప్రదేశ్ సోషల్ మీడియా టీం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమ్యూనిటీ సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, నాందేడ్ కౌన్సిలర్ బొజ్జు పాటిల్, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ అబిద్ అలీ, సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ నాయక్, ఆర్సిపూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, పాల్గొని తల్లి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం జాతర నిర్వాహకులు వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎల్లన్న గారి శివకుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, యాదగిరి యాదవ్, హనుమంత్ యాదవ్, సాయిరాం యాదవ్, భాస్కర్, చిన్న బాయ్,దిలీప్ యాదవ్, కుమార్ యాదవ్, విజయ్ యాదవ్, అనిల్ యాదవ్,వివేక్ యాదవ్, మహేష్ యాదవ్, బంటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక మూడు ట్రాక్టర్లు పట్టివేత

- తనిఖీల్లో పాల్గొన్న రెవెన్యూ అధికారి రమాదేవి
- అక్రమార్కులతో చేతులు కలిపిన అంటూ ఆరోపణలు
- తహసిల్దార్ చొరవ తీసుకుంటే అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట

వాస్తవ నేస్తం,బోనకల్: మండల పరిధిలోని కలకోట ఇసుక రేవు నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా ఒక్కో ట్రాక్టర్ ఒక కూపన్ పై పలు మార్లు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. రాయన్న పేట గ్రామానికీ చెందిన వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం గిర్దవర్ రమాదేవి తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా కూపన్లు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది.

అక్రమార్కులకు అండగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది..?

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారికి తాసిల్దార్ కార్యాలయంలో కొంతమంది సిబ్బంది అండదండలు పుష్కలంగా ఉన్నట్లు మండలంలో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో కూపన్ కు 500 రూపాయలు చొప్పున తీసుకుంటూ అక్రమ ఇసుక రవాణాకు పూర్తిస్థాయి లో సహకరిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ నడుస్తుంది ఇంత జరుగుతున్నా తాసిల్దార్ మాత్రం ఆ అధికారి యొక్క వ్యవహార శైలిపై అంటి ముట్టినట్లుగా వివరించడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందో అని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవు

-అనిశెట్టి పున్నం చందర్, తహసిల్దార్

అనుమతుల లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయంపై తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ ని వివరణకోరగా స్వాధీనం చేసుకున్న మూడు ట్రాక్టర్ లలో రెండిటికీ పదివేలు, ఒకదానికి ఐదు వేల రూపాయలను జరిమాన విధించినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వాహనాలకు ఇన్సూరెన్స్, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై పోలీసు అధికారులతో సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశ్వబ్రాహ్మణ సంఘ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

మంత్రులకు వినతిపత్రం అందించిన విశ్వబ్రాహ్మణ నాయకులు

వాస్తవ నేస్తం,బోనకల్: ఇటీవల ప్రభుత్వం 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ నాయకులు హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ.. 2009 సంవత్సరంలోనే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ కు జి.ఓ ఇవ్వడం జరిగిందని,కానీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవటం వలన విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతి వృత్తులు చేసేవారికి సరైన జీవనోపాధి దొరక్క పూట గడవడం కూడా కష్టంగా మారిందని అలాంటి చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణ చారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారుపేట భార్గవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి, ఖమ్మం జిల్లా పురోహితులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సైదాచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అబ్బరపుడి నాగమణి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ భారతి, జ్యోతి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విషజ్ఞ చారి, బొనకల్ మండల నాయకులు బంగారు అప్పలాచారి, చిట్టినోజు సతీష్ చారి, రావుట్ల లక్ష్మణాచారి, చింతకాని మండల అధ్యక్షులు గంటల వెంకటాచారి ,కార్యదర్శి తోగోటి కోటా చారి, చింతకాని అధ్యక్షుడు గంటల అంజా చారి, ముత్యాల కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- ఈ పేపర్లలో ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

GENERAL ELECTION TO HOUSE OF THE PEOPLE (LOK SABHA), 2024
MEDIA CENTRE / మీడియా సెంటర్
Media Certification & Monitoring Committee (MCMC)
మీడియ సర్టిఫికేషన్ & మానిటరింగ్ కమిటి (యంసియంసి)
Adilabad / ఆదిలాబాద్
District Election Officer, Adilabad

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ ని(ఎంసిఎంసి) మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తో కలిసి ప్రారంభించారు. ఎంసిఎంసి లో ఏర్పాటు చేసిన టీవీ లను, సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటి లైట్ ఛానల్ లు, కేబుల్ నెట్వర్క్లు, సోషల్ మీడియా, ఈ పేపర్ లో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైని కలెక్టర్ వికాస్ మహతో పాటు జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ ఆకు రసం తాగితే కీళ్ల నొప్పులు పరార్..!

మన పూర్వీకుల నుంచి పుదీనా వంటలలో ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. ఇది రుచికి రుచి సువాసన కూడా కలిగి ఉంటుంది.. పుదిన వివిధ వ్యాధులను కూడా నయం చేయడానికి వంటలలో ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు.పుదీనా ఆకులు వేడి వాతావరణం లో కూడా శరీరాన్ని చాలా చల్లగా ఉంచేలా చేస్తుంది. పుదీనా ఆకులను నమ్మడం వల్ల కూడా నోటిలో ఉండేటువంటి దుర్వాసనను కూడా తొలగించేలా చేస్తుంది. అంతేకాకుండా దంతాలకు కూడా మేలు చేస్తుందని చెప్పవచ్చు. మరి పుదీనా వల్ల మరికొన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం. పుదీనా ఆకు రసం నొప్పి నివారణగా పనిచేస్తుంది. ఏదైనా సందర్భంలో తలనొప్పి వచ్చినప్పుడు పుదీనా టీ తాగడం లేదా ఆకులను నమ్మలడం వల్ల వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకుల పేస్ట్ కీళ్ల నొప్పిలను కూడా తగ్గిస్తుంది.. పుదీనా ఆకులలో ఉండేటువంటి అమ్మినోయాసిడ్, పొటాషియం ,జింక్ వంటివి చర్మాన్ని తేమగా మృదువుగా ఉంచేలా చేస్తాయి. పుదీనా ప్యాక్ వల్ల చర్మం మీద మొటిమలు కూడా తగ్గడమే కాకుండా చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. జలుబు దగ్గుతో ఇబ్బంది పడేవారు పుదీనా ఆకులను తినడం చాలా మంచిది. పుదీనా ఆకులను మరిగించి ఆ నీటితో స్నానం చేయడం వల్ల బ్యాక్టీరియా దుర్వాసన కూడా తగ్గిపోతుంది. అలాగే దురదను కూడా తగ్గించడానికి ఈ పుదీనా చాలా సహాయపడుతుంది. జీర్ణ క్రియను బలోపేతం చేయడానికి కూడా పుదీనా సహాయపడుతుంది. జుట్టు రాలిపోతుంటే రెండు మూడు రోజులపాటు పుదీనా ఆకులను బాగా నూరి తలకు పట్టించడం వల్ల జుట్టు చాలా ఒత్తుగా పెరుగుతుంది. ఏదైనా గాయాలు అయినప్పుడు లేకపోతే కాళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు పుదీనా రసాన్ని కాళ్లకు రాసుకొని తిప్పుకోవడం వల్ల నెమ్మదిగా నొప్పులు సైతం మటుమాయం అవుతాయి.. పుదీనా ఆయిల్ తో నైనా సరే మసాజ్ వంటివి చేయించుకోవడం వల్ల మంచి లాభాలు లభిస్తాయి.

గోర్లు కొరకడం వల్ల.. ఇన్ని అనారోగ్య సమస్యలా..!!

చాలా మందికి జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితులలో మనం ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది.ముఖ్యంగా మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టీరియాలు కూడా ఉంటాయని వైద్యుల సైతం తెలియజేస్తూ ఉంటారు..సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలాసార్లు ఎక్కడెక్కడో తాకుతూ ఉంటాము. ముఖం నుంచి శరీర భాగాలకు వరకు తాకుతూనే ఉంటాము.. అయితే ఇలా అందమైన గోర్ల క్రింద లక్షలాది సూచన క్రిములు కూడా నివసిస్తుంటాయని విషయం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ముఖ్యంగా గోర్ల కింద 32 రకాల బ్యాక్టీరియాలో 28 రకాల ఫంగస్ లు వ్యాపింప చేసేటువంటి ఉంటాయని ఒక పరిశోధనలో తెలియజేశారు. ఈ పరిశోధన 2021లో జరిగింది.. కొంతమంది గోర్ల కింద నుంచి శాంపుల్స్ తీసుకొని పరీక్షించగా అందులో ఇవి బయటపడ్డాయట అయితే ఇందులో 50% నమూనాలు బ్యాక్టీరియా మాత్రమే ఉందని..6.3% ఫంగస్సు కలిగి ఉందని..43.7% బ్యాక్టీరియా ఫంగస్ మిశ్రమాలలోని సైతం కలిగి ఉన్నాయని తెలియజేశారు.ముఖ్యంగా కాలి గోర్లలో కూడా ఈ బ్యాక్టీరియా ఉంటుందని వెల్లడించారు.. అందుకే గోర్లు చేతులు చాలా శుభ్రపరమైనవి గా ఉంచుకోవాలి.ముఖ్యంగా మనం తినడానికి ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరైనా కౌగిలించుకోవడానికి మన చేతులను ఉపయోగిస్తాము.. అటువంటి పరిస్థితులలో గోర్లు శుభ్రంగా ఉండాలి.. అయితే పరిశోధకులు తెలుపుతున్న సమాచారం ప్రకారం గొర్ల కింద ఉండే బ్యాక్టీరియా ఫంగస్ వంటివి హాని చేయవని తెలియజేస్తున్నారు. అయితే కొన్ని సందర్భాలలో ఈ సూక్ష్మక్రియలు చాలా బలహీనమై ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ సోకిన వారిలో ఈజీగా ప్రవేశిస్తాయని తెలుపుతున్నారు.. దీనివల్ల గోర్లు రంగు మారడం వాపు చీమునొప్పి వంటివి వస్తాయట. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరిస్తూ ఉండాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా శుభ్రం చేసుకుంటూ ఉండాలి.. కనీసం రోజులో రెండు మూడు సార్లు అయినా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

అల్లం టీ ఎంత మంచిదో తెలుసా?

అల్లం టీ ఎంత మంచిదో తెలుసా?అల్లం సువాసన ఒత్తిడి నుంచి మంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లం టీ తాగడం వల్ల విశ్రాంతిని, మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని కొందరు పరిశోధకులు కనుగొన్నారు.కొన్ని అధ్యయనాల్లో అల్లం అధిక ఆకలిని తగ్గిస్తుందని తేలింది. ద్వారా బరువును అదుపులోకి ఉంచుకోవచ్చు. సమతుల్య ఆహారం, వ్యాయామాలతో పాటు అల్లం టీ తాగడం వల్ల బరువు వేగంగా తగ్గించడంలో సాయపడుతుంది.అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అల్లం టీ తాగడం వల్ల శరీరాన్ని ఇన్‌ఫెక్షన్‌లను నివారించగలదు. రోగనిరోధకశక్తిని మెరుగుపరచడంలో సాయపడుతుంది.అల్లం రక్తంలో చక్కెర స్థాయిలపై తగ్గించగల గుణాలు ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అల్లం టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహం ఉన్న వారి అల్లం టీ చాలా ప్రయోజనంగా ఉంటుంది.రక్త ప్రసరణను మెరుగుపరచడానికి చాలా అల్లం బెస్ట్ అని చెప్పవచ్చు. గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మెరుగైన రక్త ప్రసరణ కూడా రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.అల్లంలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కండరాల నొప్పిని తగ్గించడంలో సాయపడతాయి. అల్లం టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల కండరాల అసౌకర్యం ఉన్నవారికి మంచి ప్రయోజనకరంగా ఉంటుంది.అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, శస్త్రచికిత్స అనంతరం కలిగే వికారంను తగ్గించే సామర్థ్యం ఉంది.ఆహారం చక్కగా అరిగేలా జీర్ణక్రియకు సహాయపడుతుంది.అయితే అల్లం టీని మాత్రం ఎక్కువ కాకుండా కేవలం మితంగా మాత్రమే తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

మంచినీరు రోజుకు ఎన్ని తాగాలో తెలుసా?

ప్రతిరోజు తగినన్ని నీరు తీసుకోవాలని వైద్యులు చెబుతూ ఉంటారు. మీరు ఎంత బాగా తాగితే ఆరోగ్యం అంత బాగా ఉంటుందని, అలాగే అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు అని చెబుతూ ఉంటారు.ప్రతిరోజు మనిషి ఖచ్చితంగా తప్పకుండా రెండు లీటర్ ల నీరు కంటే ఎక్కువ నీదే తాగాలని చెబుతూ ఉంటారు. లేదంటే గ్లాసులతో పోలిస్తే కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి. కానీ మనం ప్రస్తుతం పనుల్లో పడి కనీసం మీరు తాగడానికి కూడా మనకు సమయం లేకుండా పోయింది.అలాంటప్పుడు మనం తినే ఆహారం ద్వారా అయినా శరీరానికి కావల్సిన నీరును అందించాలి. రెండు లీటర్ల నీరు కచ్చితంగా తాగాలంటూ దాహం వేయకపోయినా కొందరు తాగుతుంటారు. వారు చేసే పని, ఉండే ప్రదేశం, ఆహారపు అలవాట్లు ఇలా అనేకరకాల అంశాలపై నీరు తాగడమనేది ఆధారపడి ఉంటుంది. వ్యాయామానికి ముందు, వ్యాయామం అయిన తర్వాత లేదంటే బాగా దప్పిక వేసినప్పుడు మాత్రమే నీరు శరీరానికి బాగా ఉపయోగడపతాయి. నీరు ఎంత తీసుకున్నా మంచిదే అన్న భ్రమలో ఎవరూ ఉండొద్దని, ఎక్కువ నీరు తీసుకోవద్దని, అలా తీసుకుంటే ఎన్నో అనర్థాలు కూడా ఉంటాయట. ప్రస్తుతం ఎండాకాలం కాబట్టి ఈ వేసవికాలంలో శరీరానికి తగినన్ని నీరు తీసుకోకపోతే శరీరం డిహైడ్రేషన్ కి గురవుతుంది. కాబట్టి వేసవిలో శరీరానికి తగినన్ని నీరు తాగాల్సిందే. కాబట్టి ఒక్క వేసవిలో అని మాత్రమే కాకుండా ఇతర కాలాలలో కూడా శరీరానికి సరిపడా నీరు తాగాలి. అలా అని ఎక్కువ నీరు తీసుకున్న కూడా అనేక రకాల సమస్యలు వస్తాయి.

షుగర్ ఉన్నవారు బెల్లం తింటే..!

ప్రస్తుత రోజుల్లో చాలామంది డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. చిన్న పెద్ద అని వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే మధుమేహం రావడానికి ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లు జీవనశైలిని అని చెప్పవచ్చు. 11 ఏళ్ల వయసు నుంచి 90 ఏళ్ళు వృద్ధుల వయసు వారి వరకు చాలామంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు. ఈ డయాబెటిస్ సమస్య పెరిగిపోవడంతో ప్రతిరోజుల్లో చాలామంది చక్కెరకు బదులుగా ఎక్కువగా బెల్లాన్ని వినియోగిస్తున్నారు. మరి మధుమేహం ఉన్నవారు బెల్లాన్ని తినవచ్చా తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మధుమేహ వ్యాధిగ్రస్తులు బెల్లం తినవచ్చని, అయితే స్వచ్ఛమైన రూపంలో దొరికితేనే తినాలట. ప్రస్తుత రోజుల్లో స్వచ్ఛమైన బెల్లం దొరకడం అసాధ్యమని చెప్పవచ్చు. పంచదార కన్నా బెల్లమే ప్రమాదకరంగా మారిందని, బెల్లంతో చేసినవి తినడం మానేయాలని, అవసరమైతే స్వచ్ఛమైన బెల్లంతో ఇంట్లో చేసుకొని తినాలని చెబుతున్నారు వైద్యులు. మధుమేహం అనేది జీవనశైలి వ్యాధి అని, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా షుగరు సంక్రమిస్తోందట. విటమిన్లు, మినరల్స్, ఖనిజాల సమతుల్యత ఉన్న ఆహారాన్ని ఎవరూ తీసుకోవడం లేదని, ఇది కూడా షుగరు రావడానికి ఒక ప్రధాన కారణమవుతోందని అంటున్నారు వైద్యులు. ఆధునిక కాలంలో ప్రజల జీవనశైలి మారిపోతోంది. ఇష్టమొచ్చిన సమయానికి నిద్రపోయి ఇష్టమొచ్చిన సమయానికి లేస్తున్నారు. దీనివల్ల వ్యాయామం కూడా చేయడం లేదు. మధుమేహ వ్యాధి రావడానికి ఇది కూడా ఒక కారణమవుతోంది. విస్తృతమైన కాలుష్యం కూడా మధుమేహానికి కారణమవుతోందని, స్వచ్ఛమైన గాలి లేకపోవడం కూడా ఒక కారణమంటున్నారు. శారీరకంగా చురుకుగా ఉండకపోవడం కూడా ప్రజలకు సమస్యగా మారుతోంది. దీనివల్ల కూడా మధుమేహం వస్తోంది. కాబట్టి జీవనశైలి ఆహారము అలవాట్లు మార్చుకోవాలి. అలాగే శారీరక శ్రమ తప్పనిసరి.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా...

స్థానిక వార్తలు

మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలి

జిల్లా పాలనాదికారి రాజర్షి షా

వాస్తవ నేస్తం,బజార్ హాత్నూర్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా పాలనాదికారి రాజర్షి షా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి గదికి వెళ్లి పరిశీలించారు. మాస్ కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో 215 మంది విద్యార్థులకుగాను 214 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒక్కరు గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారి ప్రణీత కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాం తంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. అనంత రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, వైద్యాధికారులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించాలని, మహిళలకు సంబందించిన పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రబలుతున్న విషజ్వరాలు

ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

మంథని : మంథని మండలం లోని లక్కేపూర్, తోటగోపయ్య పల్లి, గంగపూరి, కాకర్లపల్లి గ్రామాలతోపాటు మరికొన్ని గ్రామాలలో ప్రజలు తీవ్రమైన విషజ్వరాలతో గత కొద్ది రోజులుగా బాధ పడుతున్నారు. ఈ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు పూర్తి పేద మధ్యతరగతి కి చెందిన వారు కావడంతో ప్రైవేటు హాస్పిటల్స్ లో వైద్య ఖర్చులు వేల రూపాయలు వెచ్చించి చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడంతో వైద్యం భారంగా మారింది. ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కీళ్ల నొప్పులు, జ్వరంతో నీరసించిపోయి ప్రభుత్వ వైద్యశాలలకు పోయే పరిస్థితి లేకపోవడంతో ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విష జ్వరాల నివారణకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామాలలో పాలకమండలి లేకపోవడంతో పారిశుద్ధం పడకేసినట్టుగా కనబడుతుంది. స్పెషల్ ఆఫీసర్లు పూర్తి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల కోసం పూర్తి సహకారం అందించాలని మండలంలో

ఇంటి పై కప్పు కూలి చిన్నారి మృతి

మెదక్ : మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జాజి తండాలో ఇంటిపై కప్పు కూలి 3 సంవత్సరాల చిన్నారి సంగీత మృతిచెందింది. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి ఇంటి పైనున్న రేకులు ఎగిరిపోవడంతో సంగీత మృతి చెందింది. ఇంటి పైన ఏర్పాటుచేసిన రేకులు పైపులు తో సహా ఈదురు గాలులకు పైకి లేవడంతో పైపులకు కట్టిన ఊయలలో ఉన్న సంగీత గాయాల పాలు కావడంతో కుటుంబీకులు హుటాహుటిన హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు..

జిల్లాలు జిల్లాలు....
ఖాళీ అయిపోతున్నాయ్...

BHARAT RASHTRA SAMITHI

నల్గొండ : పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కారు దిగేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఓ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కమల తీర్థం పుచ్చుకోగా, మరో మాజీ ఎమ్మెల్సీ కూడా కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారట.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత బీఆర్ఎస్‌లో నేతలు ఉండలేకపోతున్నారు. ముఖ్య నేతలంతా కారు దిగుతుండడంతో గులాబీ అగ్ర నేతలకు కలవరపాటుకు గురవుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి కాషాయ దళంలో చేరగా, మరో మాజీ ఎమ్మెల్సీ కూడా కమలం గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నారట.ఉమ్మడి జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలైన నల్గొండ, భువనగిరిలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులపైనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి నల్లగొండ ఎంపీ టికెట్ ను ఆశించారు. అయితే నల్గొండలో కంచర్ల కృష్ణారెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. భువనగిరి అభ్యర్థి కోసం గులాబీ దళపతి కసరత్తు చేస్తున్నారుచిన్నపరెడ్డి గతంలో ఎమ్మెల్సీగా, ఎంపీగా పోటీచేసి ఓడి పోయారు. తరువాత రెండోసారి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంతో విజయం సాధించారు. నోముల నర్సింహయ్య మరణాంతరం నాగార్జున సాగర్ అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డారు. గులాబీ దళపతి మాత్రం నోముల తనయుడు భగత్‌కే అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత చిన్నపరెడ్డి ఎమ్మెల్సీ పదవీ కాలం పూర్తయింది. మళ్లీ ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారని భావించినా దక్కలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నించినా అధిష్టానం పట్టించుకోలేదు. ప్రస్తుతం బీఆర్ఎస్ చిన్నపరెడ్డిని ఎంపీగా బరిలోకి దింపాలని ఒక దశలో అధిష్టానం ఆలోచన చేసింది. కానీ ఏమైందో తెలియదు.. కానీ, తేరా పార్టీని వీడియోలను భావిస్తున్నారట. బీఆర్ఎస్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో ముఖ్య నేతలు పార్టీని వీడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి నల్లగొండ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అవసరమైతే నల్లగొండ, భువనగిరిలో నుంచి పోటీకి సిద్ధమని కూడా అమిత్ చెప్పారు. పార్టీలో కొందరు నేతలు అమిత్ ను వ్యతిరేకించడంతో బీఆర్ఎస్ నుంచి తాను పోటీ చేసేది లేదని గులాబీ పెద్దలకు ఖరాకండిగా చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డిలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో భువనగిరి నుంచి కాంగ్రెస్ టికెట్ ఇప్పించాలని కోరారట. పార్టీలో చేరాలన్న ప్రతిపాదన కాంగ్రెస్ నుంచి వచ్చిన మాట వాస్తవమేనని సుఖేందర్ రెడ్డి కూడా చెప్పారు.నేత భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట. ఇక ఇప్పటికే హుజూర్ నగర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. వెంటనే నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా బీజేపీ సైదిరెడ్డిని ప్రకటించింది. బీఆర్ఎస్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో మరికొందరు నేతలు కూడా కారు దిగేందుకు సిద్ధమవుతున్నారట. నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ కూడా బీఆర్ఎస్ ను వీడి కమలం వైపు వెళ్లేందుకు రెడీ అవుతున్నారట.ఎమ్మెల్సీ కవిత అరెస్ట్.. తాజా రాజకీయ పరిణామాలు, ఎంపీ టిక్కెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నప రెడ్డి కారు దిగాలని నిర్ణయించుకున్నారట. బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలోకి వెళ్లే ప్లాన్‌లో ఉన్నారట. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలతో చిన్నప రెడ్డి మంతనాలు జరిపుతున్నారట. అయితే నల్లగొండ ఎంపీ బీజేపీ అభ్యర్థిగా సైదిరెడ్డిని పార్టీ అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. నల్లగొండ ఎంపీ టికెట్ లేనప్పటికీ భవిష్యత్తు రాజకీయాల కోసం కాషాయ దళంలో చేరాలని తేరా చిన్నపరెడ్డి భావిస్తున్నారట.

భారీ వర్షాలకు
నేల రాలిన పంటలు

రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల నియోజకవర్గంలో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు మండలాలో వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. వరి కోత దశలో ఉన్న పంట పొలాలు వానలకు ధ్వంసమయ్యాయి. ఆకాల వడగళ్ల వర్షానికి విర్నపల్లి లో వరిపంటలు నేల రాలాయి. బాధిత రైతులు లబోదిబో మంటున్నారు.

అడ్డగోలుగా కన్వరేషన్ జోన్
అడ్డగోలుగా కార్యకలాపాలు

hmda
PLOT APPROVAL AUTHORITIES
HYDERABAD

హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణ కోసం హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో 12 జోన్లు ఏర్పాటయ్యాయి. 41 శాతం వ్యవసాయం మాత్రమే చేయాలన్న తలంపుతో కన్జర్వేషన్ జోన్‌గా ప్రకటించారు. కొందరు రియల్టర్లు తక్కువ ధరకే భూములు వస్తున్నాయంటూ ఆ జోన్ పరిధిలో వందలాది ఎకరాలు కొనుగోలు చేశారు. ఇప్పుడేమో గుట్టుచప్పుడు కాకుండా ఆ భూముల్లో వెంచర్లు వేస్తున్నారు. దొడ్డిదారిన ప్లాట్లను అమ్మేస్తూ రూ.కోట్లు కూడగట్టుకునేందుకు ప్లాన్ సిద్ధం చేశారు. హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులను మెప్పించి అనుమతులు లేకుండానే ప్లాట్ల దందాను నడిపిస్తున్నారు. మేడ్చల్ జిల్లా రాజబొల్లారంలో కన్జర్వేషన్ జోన్‌లో ప్లాట్లు చేస్తున్నారు. తెరవెనుక కొందరు లీడర్లు, అధికారులు ఉన్నట్లు సమాచారం. అందుకే హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌కు మంగళం పాడుతూ.. ఎలాంటి చర్యలు లేకుండా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం సకల సౌకర్యాలు కల్పించామంటూ మార్కెటింగ్ చేస్తున్నారు. ఐతే అనుమతులు ఎందుకు తీసుకోలేదని ఎంక్వయిరీ చేస్తే అది పూర్తిగా కన్జర్వేషన్ జోన్‌లో ఉందని తేలింది.నేటి ఫామ్ ల్యాండ్.. రేపటి విల్లా ప్లాట్ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేది. ఐటీ, ఫార్మా, యూనివర్సిటీలు, హాస్పిటల్స్, రీసార్టులన్నీ అందుబాటులో ఉండే ప్రాంతం. ఒకే ఒక్క ప్లాట్ కొనండి. రీసేల్ చేస్తే మల్టిపుల్ ఆదాయం వస్తుంది. ప్రతి 200 గజాల ప్లాట్ లో మూడు మామిడి చెట్లు, మూడు జామ, మూడు సపోటా, మూడు ఆరెంజ్, మూడు దానిమ్మ చెట్లను పెట్టిస్తాం. త్వరపడండి అంటూ విష్ణు తేజగ్న్రాఫ్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ మేడ్చల్ మండలం రాజబొల్లారంలో విష్ణుతేజ ఎన్‌క్లేవ్ పేరిట భారీ వెంచర్ వేశారు.ఇందులో 40, 30 ఫీట్ల రోడ్లు వేశారు. ఫుట్‌పాత్‌లు, పార్కులు, ఎలక్ట్రిసిటీ సదుపాయం, వీధి దీపాలు, గ్రాండ్ ఎంట్రెన్స్ ఆర్చ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓవర్ హెడ్ ట్యాంక్ వంటి ఏర్పాటు చేశారు. ప్రతి ప్లాట్ కి నీటి కనెక్షన్, ప్లాట్ నంబర్లు, లే అవుట్ మొత్తానికి కంపౌండ్ వాల్స్, హెచ్ఎండీఏ నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు. ఇన్ని చేసినా అనుమతులు మాత్రం పొందలేదు. హెచ్ఎండీఏకి దరఖాస్తు కూడా చేసుకోలేదు. రెరా పర్మిషన్ రాలేదు. ఐతేనేం..? ప్లాట్ల దందా జోరుగానే నడుస్తున్నది. ఇప్పటికే సగానికి పైగా అమ్మేశారు.మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం రాజబొల్లారం సర్వే నం.259, 260, 261, 262, 263, 264, 275 లలో సుమారు 11 ఎకరాల్లో నాలా కన్వర్షన్ చేశారు. విష్ణుతేజ ఎన్‌క్లేవ్ పేరిట లేఅవుట్ చేసి ప్లాట్లు అమ్మేస్తున్నారు. ధరణి పోర్టల్‌లో క్యాడస్ట్రల్ మ్యాప్ మాత్రం ఈ గ్రామానికి 169 సర్వే నంబర్ల వరకే చూపిస్తున్నాయి. మొత్తం 386 ఉండగా సగం మాత్రమే కనిపిస్తున్నాయి. ఇప్పుడీ వెంచర్‌కు సంబంధించిన సర్వే నంబర్లు కూడా లేవు. ఐతే ఇన్ని సదుపాయాలు కల్పిస్తూనే నివాస స్థలాలుగానే బ్రోచర్లు పంపిణీ చేస్తున్నారు. ఇందులో 75 శాతం ప్లాట్లు అమ్మేసినట్లు మార్కెటింగ్ సిబ్బంది చెప్పారు. ఈ వెంచర్‌లో ప్లాట్ కొనుగోలు చేసిన వారు ఇండ్లు ఎట్లా నిర్మిస్తారు? గజం రూ.18 వేలు వెచ్చించి స్థలాన్ని కొనుగోలు చేస్తే అనుమతులు రాకపోతే అమ్ముకోవడం ఎట్లా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. కన్జర్వేషన్ జోన్ లోని స్థలాల్లో విల్లాలు నిర్మించేందుకు ఎవరు అనుమతులు ఇస్తారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ జిల్లా రాజబొల్లారం సర్వే నం.259 లోని 10.38 ఎకరాలు, 264లోని 10.38 ఎకరాలు, 267లోని 5.16 ఎకరాలపై ఓఎస్ నం.774/2011 ఆధారంగా కోర్టు స్టే కొనసాగుతోంది. అందుకే వీటిని పీవోబీ నిషేధిత జాబితాలో నమోదు చేసినట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ అధికారిక వెబ్‌సైట్‌లోనే దర్శన మిస్తుండడం గమనార్హం. ఓ వైపు సదరు సర్వే నంబర్లన్నీ పీవోబీలోనే కొనసాగిస్తూ వాటిని ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు చేస్తూనే ఉన్నారు. హెచ్ఎండీఏ అనుమతి పొందకపోయినా లేఅవుట్ లోని ప్లాట్ల నంబర్లతో సహా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. 2021 నుంచి పదుల సంఖ్యలో లావాదేవీలు జరిగాయి. బెంగుళూరుకు చెందిన వాళ్లు కూడా కొనుగోలు చేశారు. మరి అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇంటి నిర్మాణాలకు ఎవరు అనుమతి ఇస్తారన్న అనుమానాలు తలెత్తకుండా ఇది గ్రామ పంచాయతీ లేఅవుట్ అంటూ వినియోగదారులను మభ్యపెడుతున్నారు. ఐతే రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, హెచ్ఎండీఏ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా వారే క్రయ విక్రయాలకు సపోర్టు చేస్తుండడం గమనార్హం.విష్ణుతేజ ఎన్‌క్లేవ్ పేరిట కన్జర్వేషన్ జోన్‌లోనే లేఅవుట్ వేశామని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.అమర్‌నాథ్రెడ్డి తెలిపారు. గజం ధర మార్కెట్ విలువ రూ.2,100. దాని ప్రకారం స్టాంపు డ్యూటీ చెల్లించారు. గజం ధర రూ.18 వేలుగా కస్టమర్ల దగ్గర వసూలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతి లేని వెంచర్‌లోని ప్లాట్లకు మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ సేల్ డీడ్స్ చేస్తున్నారు. ఇందులో నాలా కన్వర్షన్ చేశారని పేర్కొన్నారు. ఇందులో ప్లాట్ల నంబర్లతో సహా ఉంది. పైగా ఆటోమెటిక్ మ్యుటేషన్ కావడం వల్ల వ్యవసాయేతర ప్లాట్‌గా రాజబొల్లారం గ్రామ పంచాయతీలో రికార్డుల ఎంట్రీ జరిగిపోతోంది. అందుకు అసెస్మెంట్ కూడా ఆటోమెటిక్‌గా జనరేట్ అవుతోంది. ఇలా ఒకటీ రెండు కాదు.. వందల్లో ట్రాన్సాక్షన్లు పూర్తి చేశారు. ఇక్కడ మరి ప్లాట్లుగా అమ్మేస్తున్నారు కదా.. హెచ్ఎండీఏ, రెరా అనుమతులు ఏవి అన్న ప్రశ్నలేవీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు రావడం లేదు. నాలా కన్వర్షన్ చేసిన తర్వాత హెచ్ఎండీఏ, రెరా అనుమతులు లే కుండా అలా ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తారు? అలా చేయడం చెల్ల దు? అసలు అలా రిజిస్ట్రేషన్లు చేసే పద్ధతే లేదు. అనుమ తులు లేకుండా ప్లాట్ నంబరు వేసి రిజిస్ట్రేషన్ చేయడం చట్ట వ్యతిరేకం.

యధావిధిగా వలంటీర్ల ప్రచారం

రాజమండ్రి : ఏపీలో వైసీపీ నేతలు, వాలంటీర్లు ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘించారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వైసీపీకి, వైఎస్ జగన్‌కు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ కనిపించారు. విశాఖపట్నం జిల్లాలోని గొలుగొండ మండలం లో వాలంటీర్లు వైఎస్ జగన్ పార్టీ తరఫున ప్రచారం చేయడంతో ఈసీ నిబంధనల ఉల్లంఘన జరిగింది.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన సమయంలోనూ వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో భాగం చేయవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. అనంతరం ఏపీ ప్రధాన ఎన్నికల అధికారిముకేశ్‌కుమార్ మీనా సైతం వాలంటీర్ల పాత్రపై క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం నియమించిన గ్రామ, వార్డు వాలంటీర్లు ప్రభుత్వంలో భాగమే కనుక వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవద్దని ఈసీఐ నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులలో టీచర్లకు మినహాయింపు ఉందని, ఎన్నికల విధుల్లో దాదాపు 60 శాతం వారే ఉంటారని చెప్పారు. అందుకే టీచర్లు లేకుండా ఎన్నికల ప్రక్రియ అంత తేలిక కాదన్నారు. ఒకవేళ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధుల్లోకి తీసుకుంటే కేవలం ఓటర్ల వేలికి ఇంకు వేయడానికి పరిమితం చేస్తామని ఏపీ సీఈఓ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం వాలంటీర్లను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని హెచ్చరించినా, ఈసీ ఆదేశాలను ఏపీలో వాలంటీర్లు బేఖాతరు చేస్తున్నారు. పైగా ఇంటింటి ప్రచారానికి వెళ్లి వైఎస్ జగన్‌కు, వైసీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. జగనన్నను గెలిపించుకోవాలని తాము ప్రచారం చేస్తున్నామంటూ ప్రచారానికి వెళ్లిన వాలంటీర్లు బహిరంగంగానే చెబుతున్నారు. వాలంటీర్ల మాటలు విని స్థానికులు కంగుతిన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలు, చేస్తున్న సంక్షేమం గురించి ప్రచారం చేయవచ్చు కానీ, పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేసే హక్కు మీకు లేదంటూ వాలంటీర్లను స్థానికులు నిలదీశారు. ఏ కుటుంబానికి ఎంత లబ్ది జరిగిందో చెప్పడంతో పాటు, ఫోన్ ద్వారా లబ్దిదారుల ఫొటోలు తీసి, సేవ్ చేస్తున్నారు. తమ ఫొటోలు ఎందుకు తీస్తున్నారని సైతం అక్కడి ప్రజలు వాలంటీర్లను ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను నిఘా వ్యవస్థలా వినియోగించుకుంటుందని, వారికి ప్రజల డేటా ఎందుకు ఇవ్వాలని గతంలో పవన్ కళ్యాణ్, టీడీపీ నేతలు ప్రశ్నించారు. వాలంటీర్లను ప్రభుత్వ సొమ్ముతో పోషించి, వైసీపీ పార్టీ తరఫున ప్రచారం చేయిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. గతంలో ఈ విషయం హైకోర్టు వరకు వెళ్లగా.. వాలంటీర్లు ప్రభుత్వ పనులు మాత్రమే చేయాలని, పార్టీలకు సంబంధించిన పనుల్లో వారు జోక్యం చేసుకోకుండా చూడాలని సైతం కోర్టు ఆదేశించింది. వాలంటీర్లకు జీతాలు, వారి విధులు, ఏ అంశాల మేరకు వారిని నియమించారని సైతం గతంలో హైకోర్టు ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తాజాగా ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ వాలంటీర్ల అంశం అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన మధ్య మరోసారి వివాదంగా మారనుంది

హీరోయిన్‌గా అంత ఈజీ కాదు!

బిగ్ బాస్ బ్యూటీ దివి వాద్యా.. షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. రవితేజ పక్కన హీరోయిన్‌గా ఆఫర్ ఇచ్చి రాత్రి రాత్రి హీరోయిన్ ని మార్చేశారంటూ బాంబ్ పేల్చింది. బిగ్ బాస్ బ్యూటీ దివి.. ఇటీవల లంబసింగి చిత్రంతో ఆడియెన్స్ ముందుకొచ్చింది. హీరోయిన్‌గా మెప్పించింది. తానుకూడా హీరోయిన్‌గా చేయగలను అనే విషయాన్ని చాటి చెప్పింది. మేకర్స్ కి ఆ సందేశాన్ని పంపించింది. అదే సమయంలో దివి పేరు ఇప్పుడు మరింతగా వినిపిస్తుంది. తాను హీరోయిన్‌గా అయినా, నటిగా కీలక పాత్రల్లో అయినా సినిమాలు చేస్తానని, పలు మంచి ప్రాజెక్ట్ లు తనకు వస్తున్నట్టు చెప్పింది దివి. ఈ క్రమంలో ఆమె ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. మాస్ మహారాజా రవితేజ పక్కన హీరోయిన్‌గా అవకాశం వచ్చిందని, కానీ రాత్రికి రాత్రి హీరోయిన్‌ని మార్చేశారని తెలిపింది దివి. తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆమె పలు యూట్యూబ్ ఛానెల్స్ తో ముచ్చటించింది. ఇందులో ఆమె అనేక విషయాలను పంచుకుంది. హరీష్ శంకర్ గురించి చెబుతూ, ఆయన తనకు మంచి స్నేహితుడని, సపోర్టివ్, మెంటర్ అని పేర్కొంది. ఆస్కార్ విన్నింగ్ కెమెరామెన్ రిచర్డ్ హైదరాబాద్ వచ్చినప్పుడు హరీష్ శంకర్ తీస్తున్న సినిమా సెట్‌కి ఆయన్ని తీసుకెళ్లానని, ఆసమయంలో ఎంతో బాగా చూసుకున్నారని, ఆ టైమ్‌లోనే పరిచయం ఏర్పడిందని, తనని ఎంతో బాగా చూసుకుంటారని, సపోర్ట్ చేస్తారని తెలిపింది దివి. హీరోయిన్‌గా ఆయన సినిమాల్లో అవకాశాల గురించి చెబుతూ, ఆయన ఏ పాత్ర చేయమన్నా చేస్తానని తెలిపింది. ప్రస్తుతం రవితేజతో చేస్తున్న సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నట్టు తెలిపింది.

ఆమె యాక్టింగ్ ఎంతో ఇష్టం..

మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా ఎదిగేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన టైగర్ నాగేశ్వరరావు, ఈగల్ వంటి సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేసిన రవితేజ..కొంతవరకు సక్సెస్ అయ్యారు. రవితేజ ప్రస్తుతం హరీశ్? శంకర్ ?తో చేస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమా మీదే ఆయన అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొదలైనట్టు ఈ సినిమా బృందం తెలిపింది. నిజానికి ఎంత పెద్ద స్టార్ హీరో, హీరోయిన్ అయిన సరే ఫేవరెట్ హీరో, హీరోయిన్, దర్శకులు ఉండటం సహజమే కదా.. ఇకపోతే రవితేజ కూడా ఈ మధ్య జరిగిన ఓ ఇంటర్వ్యూలో తనకు నచ్చిన హీరోయిన్ గురించి ప్రస్తావించారు. అదేవిధంగా ఇంటర్వ్యూలో అనుష్క, ఇలియానా, త్రిష, శ్రియ వీరిలో ఎవరు ఇష్టం అంటూ యాంకర్ అడిగిన ప్రశ్నకు., తనకి అనుష్క అంటే ఇష్టమని, ముఖ్యంగా ఆమె యాక్టింగ్ ఎంతో ఇష్టమని చెప్పుకొచ్చారు. ఇకపోతే ఆ ఇంటర్వ్యూలో అడిగిన హీరోయిన్ల అందరితోనూ రవితేజ ఒక్కో హిట్ సాధించారు. ముఖ్యంగా హీరోయిన్ ఇలియానాతో ఖతర్నాక్, కిక్?, దేవుడు చేసిన మనుషులు, అమర్ అక్బర్ ఆంటోని సినిమాలు చేశారు. వీటిలో 'కిక్' సూపర్ డూపర్ హిట్ సంధించింది. అలాగే మరో హీరోయిన్త్ త్రిషతో చేసిన కృష్ణ సినిమాలో నటించగా అది బాక్స్ ఆఫీస్ దగ్గర అది భారీ హిట్ అందుకుంది. ఇక మరో హీరోయిన్శ్ శ్రీయతో చేసిన భగీరథ ఆశించిన హిట్ సాధించలేకపోయింది.

బిజీగా ఉండటాన్ని ఎంజాయ్ చేస్తున్నా..

మరాఠీ భామ మృణాల్ ఠాకూర్‌ను అదృష్ట నాయికగా అభివర్ణిస్తున్నారు. తొలుత మాతృభాషలో, ఆ తర్వాత హిందీలో సినిమాలు చేసినప్పటికీ ఆశించిన గుర్తింపును సంపాదించుకోలేకపోయిందీ భామ. తెలుగులో అరంగేట్ర చిత్రం 'సీతారామం'తోనే ఈ అమ్మడి దశ తిరిగింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ వరుస విజయాలతో దూసుకుపోతున్నది. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది మృణాల్. గత రెండేళ్లుగా విరామం లేకుండా పనిచేస్తున్నానని, ఒక్కోసారి నిద్రకు కూడా సరైన సమయం ఉండటం లేదని చెప్పింది. 'నా ఫ్యామిలీతో గడపడానికి కూడా సమయం చిక్కడం లేదు. అయితే వర్క్‌లో బిజీగా ఉండటాన్ని ఎంజాయ్ చేస్తున్నా. ప్రతి సినిమాలో నా బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా' అని చెప్పుకొచ్చింది. కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమై కథలను ఎంచుకొని ప్రయాణం సాగిస్తున్నానని, మంచి పాత్రల ద్వారా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవాలన్నదే తన అభిమతమని మృణాల్ ఠాకూర్ పేర్కొంది.

పాత్రలతో ప్రయోగాలు చేస్తున్నా

ప్రేమమ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఆ తర్వాత తెలుగులో యువ హీరోలతో కలిసి నటిస్తూ సూపర్ హిట్స్ ను ఖాతాలో వేసుకుంది. కొంతకాలంగా యువతను ఆకట్టుకునే కొత్తదనంతో కూడిన కథలను ఎంచుకుంటూ సక్సెస్ ట్రాక్‌పై వెళ్తోంది. ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న టిల్లు 2 లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మార్చి 29న విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా సాంగ్‌ను లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా అనుపమపరమేశ్వరన్ మాట్లాడుతూ.. టిల్లు స్క్వేర్ మనసు, ఆత్మ లిలీ. నేను అలాంటి క్రేజీ రోల్‌ను తిరస్కరించేంత పిచ్చి అమ్మాయిని కాదు. నా అభిమానులు టిల్లు 2ను ప్రేమిస్తారు. సిద్దుతో పనిచేయడాన్ని చాలా ఎంజాయ్ చేశా. నేనిప్పటివరకు చేసిన అత్యంత ప్రత్యేకమైన పాత్రల్లో ఇది కూడా ఒకటి. గత మూడేండ్లుగా నేను పాత్రలతో ప్రయోగాలు చేస్తున్నానం టూ చెప్పుకొచ్చింది అనుపమపరమేశ్వరన్ . ఇప్పటికే షేర్ చేసిన టిల్లు 2 గ్లింప్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తుండగా.. టికెటే కొనకుండా, రాధికా రాధికా పాటలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సిద్దు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో షురూ అయిన గ్లింప్స్ వీడియోలో.. టిల్లుకు బర్త్ డే విషెస్ చెప్పిన హీరోయిన్..గతేడాది నీ పుట్టినరోజు నువ్వెక్కడున్నావ్ అని అడుగుతుంది. ఆ తర్వాత ఫస్ట్ పార్టు సీన్లను మరోసారి చూడొచ్చు. మేం మా ఫ్రెండ్స్ అంతా కలిసి సినిమా చూసినం. నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి.. పాతయే గానీ తీపియైతే కావు.. అని సిద్దు చెబుతున్న డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.

త్వరలో షూటింగ్ షురూ..

మహేశ్‌తో సినిమాపై కీలక అప్‌డేట్ ఇచ్చిన దర్శకధీరుడు

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో రానున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవల జపాన్ వెళ్లిన డైరెక్టర్ రాజమౌళి మీడియాతో మాట్లాడుతూ తాను మహేశ్‌తో సినిమా చేస్తున్నట్లు చెప్పారు. ఆయన మంచి నటుడని, చాలా అందంగా ఉంటారని వెల్లడించారు.. మీలో కొందరికి ఆయన గురించి తెలిసే ఉంటుందన్నారు. ప్రస్తుతం ఆ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నదని తెలిపారు. త్వరలో చిత్రీకరణను ప్రారంభిస్తామన్నారు. వేగంగా నిర్మాణం పూర్తి చేసి మహేశ్‌బాబును ఇక్కడికి తీసుకురావాలని భావిస్తున్నాని చెప్పారు. రామ్‌చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా ఆయన తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్' గతేడాది జపాన్‌లో విడుదలైన విషయం తెలిసిందే. ప్రేక్షకులతో కలిసి ఆ సినిమాను వీక్షించేందుకు తన సతీమణితో కలిసి రాజమౌళి ఇటీవల అక్కడికి వెళ్లారు. వారి అభిమానాన్ని ప్రశంసిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో (ట్విట్టర్) పోస్ట్ చేశారు. 'జపాన్‌వాసులు 'ఆర్‌ఆర్‌ఆర్' మూవీని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. దీనికోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు' అంటూ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv (K), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv (K), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com